News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక


Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :105 | ఖమ్మం | ఆదివారం, జూన్ 2, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# తెలంగాణలో నువ్వా నేనా!

## కాంగ్రెస్-బీజేపీ మధ్య పోటాపోటీ.. అయినా, బీజేపీదే పైచేయి



- బీఆర్ఎసకు ఒక్క సీటూ రాకపోవచ్చు.. ఎగ్జిట్ పోల్స్ అంచనా
- కాంగ్రెస్‌కు 7-8, బీజేపీకి 8-9 సీట్లు.. ఇది ఆరా సర్వే
- ఇరు పార్టీలకు 7-9 చొప్పున అని ఏబీపీ సీఓటర్ లెక్క
- హస్తానికి 4-6, కమలానికి 11-12 సీట్లన్న ఇండియా టుడే
- బీఆర్ఎసకు ఒక్క సీటూ అనుమానమే!
- ఎగ్జిట్ పోల్స్ సర్వే అంచనా

**సీకే న్యూస్ హైదరాబాద్ :** తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నువ్వా నేనా అంటూ పోటీ పడ్డాయా!? ఫలితాల్లోనూ ఆ రెండూ ఢీకొంటున్నాయా!? రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికిని కోల్పోనుందా!? ఈ ప్రశ్నలకు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు 'ఔను' అనే అంటున్నాయి. శనివారం సాయంత్రం వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ సర్వే సంస్థల అంచనా ప్రకారం.. కాంగ్రెస్, బీజేపీ సమాన సీట్లను సాధించనున్నాయి. మరికొన్ని సంస్థలు అయితే.. కాంగ్రెస్ కంటే బీజేపీయే పైచేయి సాధిస్తుందని అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఆరా సర్వే సంస్థ, ఏబీపీ-సీ ఓటర్, పీపుల్స్ పల్స్ సంస్థలు రెండు పార్టీలు దాదాపు సమాన సంఖ్యలో సీట్లు గెలుచుకుంటాయని పేర్కొన్నాయి. కాంగ్రెస్ కచ్చితంగా విజయం సాధించనున్న స్థానాల్లో వరంగల్, పెద్దపల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, నాగర్ కర్నూలు, భువనగిరి ఉన్నాయని అనేక సంస్థలు పేర్కొన్నాయి.

కాంగ్రెస్ గెలుపొందనున్న అన్ని స్థానాల్లోనూ బీజేపీ రెండో స్థానంలో, బీఆర్ఎస్ మూడో స్థానంలో ఉండనున్నాయి. ఇండియా టుడే, న్యూస్-18, జన్ కీ బాత్, ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ సంస్థలు మాత్రం బీజేపీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని విశ్లేషించాయి. గత ఎన్నికల్లో 4 స్థానాల్లో బీజేపీ గెలిచింది. వీటిలో ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్ ఉన్నాయి. వీటిని నిలబెట్టుకోవడంతోపాటు చేవెళ్ల, మల్కాజిగిరి, జహీరాబాద్ స్థానాల్లోనూ విజయం సాధించే అవకాశాలున్నాయని ఈ సంస్థలు పేర్కొన్నాయి. అన్ని సంస్థల కంటే భిన్నంగా బీజేపీ 11-12 స్థానాలను కైవసం చేసుకుంటుందని ఇండియా టుడే -

వివరాలు 2లో..

## కాకతీయులను సమ్మక్క, సారక్కలను చంపిన రాజులుగనే చూస్త...

### కళాతోరణం ఉంటదా ఉండదా అన్నది ప్రజలే నిర్ణయిస్తరు

- ప్రభుత్వ చిహ్నం, విగ్రహంపై అసెంబ్లీలో చర్చకు పెడతం
- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంపై కేసీఆర్‌కు గౌరవమే లేదు..
- తెలంగాణ గేయం రూపకల్పన పూర్తి బాధ్యత అందెశ్రీదే
- డిమాండ్‌తోనే బీర్లకు కొరత.. విత్తనాల లోటు లేనే లేదు
- లోక్‌సభ ఫలితాలు వంద రోజుల పాలనకు రెఫరెండమే!
- 9-12 ఎంపీ సీట్లు, కంటోన్మెంట్, ఎమ్మెల్సీ గెలుస్తం
- తెలంగాణలో బీజేపీకి 4-5 సీట్లేనని నడ్డానే చెప్పిండు
- కేసీఆర్ కోసమే ట్యాపింగ్ కేసు బీజేపీ సీబీఐకివ్వాలంటోంది
- వేడుకలకు సోనియా రాకపోతే వీడియో సందేశం
- మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..



## కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించం

### తెలంగాణ సీఈవో వికాస్ రాజ్



- కౌంటింగ్ కేంద్రం వద్ద నాలుగంచెల భద్రత ఉంటుందని వెల్లడి
- ప్రతి మూలను కవర్ చేసేలా సీసీ కెమెరాలు ఉంటాయన్న సీఈవో
- సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు సిబ్బందిని ర్యాండమ్‌గా కేటాయిస్తామన్న సీఈవో

వివరాలు 2లో..

## గన్నవరం చేరుకున్న చంద్రబాబు... సీఎం, సీఎం అంటూ హోరెత్తించిన టీడీపీ శ్రేణులు

- ఏపీలో జూన్ 4న ఓట్ల లెక్కింపు
- నేడు ఎగ్జిట్ పోల్స్ విడుదల
- ఉత్సాహం మీదున్న టీడీపీ శ్రేణులు
- ఎన్టీఆర్ భవన్ ను విద్యుత్ దీప కాంతులతో ముస్తాబు



**సీకే న్యూస్ హైదరాబాద్ :** జూన్ 4న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబు నేడు హైదరాబాద్ నుంచి ఉండవల్లి నివాసానికి తిరిగొచ్చారు. ఎగ్జిట్ పోల్స్ విడుదలైన నేపథ్యంలో ఉత్సాహంతో ఉన్న టీడీపీ శ్రేణులు గన్నవరం ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికాయి. సీఎం, సీఎం అంటూ నినాదాలతో టీడీపీ నేతలు, కార్యకర్తలు హోరెత్తించారు. అటు, పార్టీ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ ను భవన్ ను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.

కాగా, చంద్రబాబుకు స్వాగతం పలకడానికి ఎయిర్ పోర్టుకు వచ్చిన వారిలో కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా, యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణప్రసాద్, బోడె ప్రసాద్ తదితరులు ఉన్నారు. వారందరికీ అభివాదం చేస్తూ చంద్రబాబు ఉండవల్లి నివాసానికి వెళ్లారు.

వివరాలు 2లో..

## ట్యాంక్ బండ్ పై సంబురంగా దశాబ్ది వేడుకలు



**సీకే న్యూస్ హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర అవతరన దశాబ్ది వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల నేపథ్యలో హుస్సేన్ సాగర్ పై ట్రాఫిక్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. వివిధ రకాల ప్రదర్శనల కోసం కళాకారులు కదిలి వస్తున్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే స్టాళ్లు కూడా ఏర్పాటయ్యాయి. సందర్శకులను ఆకట్టుకునే ప్రదర్శనలు, ఆట వస్తువులు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ప్రధాన వేదికపై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు కాసేపట్లో ప్రారంభం కానున్నాయి. లైవ్ ప్రసారం కోసం ఎల్ ఈడీ స్క్రీన్లు సిద్ధమయ్యాయి.

వివరాలు 2లో..

## ముగిసిన సార్వత్రిక ఎన్నికల ఏడో దశ పోలింగ్

- దేశంలో ఈసారి ఏడు దశల్లో పోలింగ్
- నిన్నచివరి విడత పోలింగ్
- నిన్న సాయంత్రం 6 గంటలకు ముగిసిన ఓటింగ్
- నిన్న సాయంత్రం 5 గంటల వరకు 58.34 శాతం పోలింగ్

వివరాలు 2లో..



## చంద్రబాబు ఏ దేశం వెళ్లాడు... ఏ దేశం నుంచి తిరిగొచ్చాడు?



- చంద్రబాబు ఎక్కడికి వెళ్లాడో తెలియదన్న జోగి రమేశ్
- 10 రోజుల తర్వాత శంషాబాద్ లో దిగాడని వెల్లడి
- ఎల్లో మీడియా పత్రికల్లో తలోరకంగా రాశారని

**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఏపీ మంత్రి జోగి రమేశ్ ఇవాళ మీడియా సమావేశం నిర్వహించి టీడీపీ అధినేత చంద్రబాబుపై ధ్వజమెత్తారు. చంద్రబాబు ఎక్కడికి వెళ్లాడో తెలియదు కానీ, 10 రోజుల

వివరాలు 2లో..

## తెలంగాణలో మరో పదేళ్లు రేవంత్ ప్రభుత్వమే ఉంటుంది



**సీకే న్యూస్ హైదరాబాద్ :** ప్రజాస్వామ్యంలో బీఆర్ఎస్ కు తావు లేదన్నారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. త్వరలోనే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్నారు. రాష్ట్ర గీతంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. జూన్ 1వ తేదీ శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా

వివరాలు 2లో..

# కాకతీయులను సమ్మక్క, సారక్కలను చంపిన రాజులుగనే చూస్త...

"సమ్మక్క, సారక్క, జంపన్నలను చంపినవారిగానే కాకతీయ రాజులను నేను చూస్తా. పన్నులు చెల్లించబోం అని అన్నందుకు ఆ గిరిజన యోధులపై దాడి చేసి హతమార్చారు. రుద్రమదేవి హయాం వరకు కాకతీయ సామ్రాజ్యాన్ని రెడ్డి సామంతులు కాపాడారు. ప్రతాపరుద్రుడు వచ్చాక పద్మనాయకులను చేరదీశాడు. వారు చేయివ్వడంతో ఆ సామ్రాజ్యం పతనమైంది" అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భారత ప్రభుత్వం సారనాథ్ స్థూపం నుంచి అశోక చక్రాన్ని స్వీకరించిందని.. ఇది ధర్మాన్ని చాటుతుందని పేర్కొన్నారు. తెలంగాణ చిహ్నం మార్పునకు కేంద్రం అనుమతి తీసుకుంటాం అని చెప్పారు. "రాష్ట్ర చిహ్నానికి సంబంధించి కళాకారులు కొన్ని నమూనాలిచ్చారు. వాటిపై చర్చలు జరుగుతున్నాయి.

చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీలో చర్చకు పెడతాం. చిహ్నంలో కాకతీయ కళాతోరణం ఉండేదీ, లేనిదీ ప్రజలే నిర్ణయిస్తారు. సూచనలు, అభ్యంతరాలుంటే బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి నివేదించవచ్చు" అని అన్నారు. శనివారం తన నివాసంలో మీడియాతో సీఎం రేవంత్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ తనకు దక్కిన జీవితకాలపు అవకాశమని సీఎం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో వీటిని నిర్వహించడం, అందరినీ భాగస్వాములు చేయడం అదృష్టమన్నారు. అమరుల స్థూపాన్ని రూ.వెయ్యి కోట్లతో కట్టాలని మొదట డిమాండ్ చేసింది తానేనన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటే కేసీఆర్‌కు కనీస గౌరవం లేదని రేవంత్ మండిపడ్డారు. భారత్ కంటే ఒక రోజు ముందు పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొన్నట్లు.. రాష్ట్ర ప్రభుత్వం కంటే ముందు కేసీఆర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారని ఎద్దేవా చేశారు. దశాబ్ది వేడులకు రాని ఆయన అసెంబ్లీకి వస్తారంటే ఎవరు నమ్ముతారని అన్నారు. అమర వీరులన్నా, అమరుల స్థూపం అన్నా కేసీఆర్‌కు ఎందుకంత ద్వేషమని ప్రశ్నించారు. అమరుల స్థూపం వద్దకు వెళ్లేందుకు, పరేడ్ గ్రౌండ్, ట్యాంక్‌బండ్ కార్యక్రమాలకు, సోనియాగాంధీని ఆహ్వానించేందుకూ ఎన్నికల సంఘం అనుమతి తీసుకున్నట్లు సీఎం తెలిపారు.

నిబంధనలు కేసీఆర్, కేటీఆర్‌కు వేరేలా ఉంటాయా? అని వ్యాఖ్యానించారు. ఉద్యమంలో కేసీఆరే ఉండాలి.. ఆయన గురించే చర్చించాలా? అని నిలదీశారు. జయ జయహే తెలంగాణ గేయం రూపకల్పన బాధ్యతను దానిని రాసిన, పాడిన అందెశ్రీకే అప్పగించామని సీఎం స్పష్టం చేశారు. సంగీత దర్శకుడు మొదలు మొత్తం బృందాన్ని ఆయనే ఎంచుకున్నారని చెప్పారు. ఆ గీతం.. బృందగానంతో సాగుతుందని, వాయిద్యకారుల్లో బెంగాలీలు, మలయాళీలూ ఉండొచ్చనని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు పొడిగించాలన్న కొందరు నేతల డిమాండ్‌పై స్పందిస్తూ.. రాష్ట్రం ఏర్పడిన మూడేళ్లకే ఏపీ ప్రభుత్వం వారికి సంబంధించినవన్నీ తెలంగాణకు అప్పగించేసి వెళ్లిపోయిందన్నారు.

ఇక ఆ చర్చే లేదని, అలాంటిది కావాల్సింది కేసీఆర్, కేటీఆర్‌కేనని వ్యాఖ్యానించారు. దశాబ్ది వేడుకలకు రావాలంటూ కేసీఆర్‌తో పాటు అన్ని పార్టీల అధినేతలనూ ఆహ్వానించామని సీఎం తెలిపారు. కానీ, తెలంగాణను వ్యాపార వస్తువుగా చేసుకుని ఇంకా లాభం పొందాలని కేసీఆర్ చూస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎసగా మార్చి పార్టీలో తెలంగాణను లేకుండా చేసుకుంది కేసీఆరేనన్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తూ.. కేసీఆర్‌ను కాపాడేందుకు బీజేపీ నేతలు తాపత్రయపడుతున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్ర పోలీసుల మనోధైర్యాన్ని దెబ్బతీయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పుడే ఫోన్ ట్యాప్ అయిందని ఆరోపించారని, అప్పుడే ఎందుకు విచారణకు ఆదేశించలేదని ప్రశ్నించారు.

**అమరవీరులను గుర్తించే వ్యవస్థ ఏర్పాటు చేస్తాం**

తెలంగాణ అమరులను గుర్తించే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. గ్రామసభల్లో దరఖాస్తులు తీసుకున్నామని, పోలీస్ స్టేషన్ల నుంచి ఎఫ్ఐఆర్‌లూ తెప్పించి.. పరిశీలిస్తామని చెప్పారు. బీజేపీ వాళ్లు చెప్పినవవి చేయడానికి తమ పార్టీ వారి అనుబంధ సంస్థ కాదని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెప్పి ఓట్లడిగాయని, ప్రజలు వారికి ఇవ్వాల్సింది ఇచ్చారన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం కోసం శంకుస్థాపన చేసిన స్థలంలో తాము తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని అనుకున్నామని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయ కాంపౌండ్ లోపలే ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. విగ్రహం రూపకల్పన బాధ్యతను ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు అప్పగించినట్లు తెలిపారు.

**డిమాండ్ పెరగడం వల్లనే బీర్లకు కొరత**

డిమాండ్ పెరగడం వల్లనే రాష్ట్రంలో బీర్ల కొరత ఏర్పడిందని సీఎం చెప్పారు. కొత్త బ్రాండ్లపైన స్పందిస్తూ దారిన పోయే ఏ బ్రాండ్ అయినా బెవరేజెస్ కార్పొరేషన్ గోదాంలో స్టాక్ పెట్టుకోవచ్చని, అమ్ముడుపోయినవాటికి కార్పొరేషన్.. పైసలు కట్టిస్తదన్నారు. ఒక్క సంస్థకు చెందినవి తప్ప రాష్ట్రంలో విత్తనాలకు కొరత లేదని సీఎం స్పష్టం చేశారు. ఆ సంస్థ ఇప్పటికే మొత్తం కేటాయించేసిందని, ఇంకా కావాలంటే సమయం పడుతుందన్నారు. ఆదిలాబాద్‌లోనే సమస్య ఉందని, మహారాష్ట్ర రైతులు వచ్చి విత్తనాలు తీసుకెళ్తుండడమే దీనికి కారణమని పేర్కొన్నారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ అమలు చేస్తామని సీఎం మరోసారి చెప్పారు. లే అవుట్ చేసిన భూములు, రోడ్లు, టాటా బిర్లాలకు కూడా రైతు బంధు ఇచ్చారని కేసీఆర్‌ను తప్పుబట్టారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలన్నదానిపై అసెంబ్లీలో చర్చ పెడతామని స్పష్టం చేశారు.

**కాళేశ్వరంపై కేసీఆర్ 3 నెలలు ఏం చేశారు?**

కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధించి ఏజెన్సీలు ఇచ్చే నివేదికలను బట్టి చర్యలు తీసుకుంటామని సీఎం చెప్పారు. కేసీఆర్ ఉన్నప్పుడే మేడిగడ్డ కుంగిందని.. మూడు నెలల్లో ఎందుకు మరమ్మతులు చేయించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ తన మేధావితనంతో ఎన్డీఎసఏకు నివేదిక ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి నిరోధంపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉన్నది విద్యుత్తు అంతరాయాలే కానీ.. కోతలు కాదని రేవంత్ స్పష్టం చేశారు. ఏ సబ్‌స్టేషన్‌కైనా వెళ్లి ఐదు నెలల లాగ్‌బుక్‌లు తీద్దామని, కోతలా? అంతరాయాలా? అన్నది పరిశీలన చేద్దామని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. తీవ్ర ఎండలు, కరువు పరిస్థితులతో నీళ్లు లేక విద్యుత్తు వాడకం తీవ్రంగా పెరిగిందని, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ ఎక్కువై ట్రిప్ అవడం, కాలిపోవడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. కాగా, నయీమ్ కేసుకు సంబంధించి ఇంకా చర్చే జరగలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలిచ్చామన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తాము ఇచ్చిన 30 వేల ఉద్యోగాలతో జాబితాను విడుదల చేస్తామని, బీఆర్ఎస్ జాబితాను విడుదల చేయాలని సవాల్ విసిరారు. టీ శాట్ ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ క్లాసులు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఉపాధ్యాయుడు అందుబాటు లేని స్కూళ్లలో ఇది ఉపయోగంగా మారుతుందన్నారు.

**రెఫరెండమే.. కేంద్రంలో ఇండియానే**

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమేనని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ, కంటోన్మెంట్‌లోనూ గెలుస్తామన్నారు. ఆశించిన ఫలితం రాకుంటే ఏం చేస్తారనగా.. ప్రస్తుతం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నామని, ఇకపై మరో రెండు గంటలు అదనంగా పనిచేస్తానన్నారు. కాంగ్రెసకు 9 నుంచి 12 సీట్లు వస్తాయని, బీజేపీకి 4 నుంచి 5 సీట్లు వస్తాయంటూ ఆ పార్టీ అధ్యక్షుడు నడ్డానే ట్వీట్ చేశారన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి వస్తుందని, కీలకమైన మంత్రి పదువులు తీసుకుని రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకుంటామని చెప్పారు. కేంద్ర బడ్జెట్ తర్వాతనే రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాలు ఉంటాయని స్పష్టత ఇచ్చారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సావాలకు నేను రాను

- మొదటి పేజి తరువాయి

కాం గ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తోందని నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోకడలను వీడి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కాగా, రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించిన సంగతి తెలిసిందే. వ్యక్తిగతంగా లేఖ రాయడంతో పాటు ఆహ్వాన పత్రికను కూడా ఆయనకు పంపారు. సీఎం సూచన మేరకు ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారు హర్కర్ వేణుగోపాల్ ఆహ్వాన పత్రికను స్వయంగా కేసీఆర్ కు అందజేశారు.

## కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించం

:ఈ నెల 4న లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో... కౌంటింగ్ కేంద్రంలో ఏజెంట్ల వద్ద, సిబ్బంది వద్ద సెల్ ఫోన్లు ఉండవని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద నాలుగంచెల భద్రత ఉంటుందని తెలిపారు. మరో మూడు రోజుల్లో ఓట్ల లెక్కింపు ఉన్నందున సీఈవో వికాస్ రాజ్ మీడియా సమావేశం నిర్వహించారు.

కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూలను కవర్ చేసేలా సీసీ కెమెరాలు ఉంటాయన్నారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10వేల మంది సిబ్బంది పాల్గొంటారని వెల్లడించారు. సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు సిబ్బందిని ర్యాండమ్‌గా కేటాయిస్తామన్నారు. లెక్కింపు రోజున ఉదయం ఐదు గంటలకు మరోసారి ర్యాండమ్‌గా సిబ్బందిని కేటాయిస్తామన్నారు. స్ట్రాంగ్ రూం నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు.

## ట్యాంక్ బండ్ పై సంబురంగా దశాబ్ది వేడుకలు

సాయంత్రం 6.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ట్యాంక్ బండ్ కు హాజరై కార్నివాల్ ను వీక్షించే అవకాశం ఉంది. దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన శకటం విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ శకటాన్ని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షి ఇవాళ ఉదయం గాంధీ భవన్ వద్ద ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఉత్సవాలను వీక్షించేందుకు ప్రజలు తరలివస్తున్నారు.

## కూటమికే జై!

- మొదటి పేజి తరువాయి

పోలింగ్ రోజు ఓటు వేసిన ఓటర్ల నుంచి తెలుసుకున్న అభిప్రాయ సేకరణ కావడంతో వీటిని ఎగ్జిట్ పోల్స్‌గా పిలుస్తున్నారు. మిగిలిన సర్వేలతో పోలిస్తే ఇవి వాస్తవ ఫలితాలకు దగ్గరగా ఉంటాయన్న అభిప్రాయం ఉండడంతో ప్రజల్లో వీటిపై అమితమైన ఆసక్తి వ్యక్తమవుతోంది.

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సర్వే నిర్వహించిన జాతీయ స్థాయి మీడియా సంస్థల్లో ఎక్కువ.. ఏపీలో టీడీపీ కూటమి భారీ విజయం సాధించబోతున్నట్లు తెలిపాయి. ఇండియా టీవీ–సీఎన్ఎక్స్, సీఎన్ఎన్–న్యూస్18, ఏబీపీ–సీ–వోటర్, టుడేస్ చాణక్య, పిమార్క్, జన్ కీ బాత్, రిపబ్లిక్ టీవీ–మ్యాట్రిజ్, ఇండియాటుడే సంస్థల సర్వేలు కూటమి విజయాన్ని అంచనా వేశాయి. ఒక్క టైమ్స్ నౌ–సీటీజీ మాత్రం వైసీపీ రెండోసారి గెలవబోతున్నట్లు అభిప్రాయపడింది.

అదీ స్వల్ప మెజారిటీనే సూచించడం గమనార్హం. ఆ పార్టీకి 14 లోక్‌సభ స్థానాలు వస్తాయని.. కూటమికి 11 వస్తాయని పేర్కొంది. మిగిలిన సర్వేలు మాత్రం టీడీపీకి భారీ విజయాన్ని సూచించాయి. ఇండియా టీవీ సర్వే టీడీపీ కూటమికి 19–23 సీట్లు వస్తాయని పేర్కొంటే.. ఏబీపీ–సీ వోటర్ సర్వే ఏకంగా 21–25 ఎంపీ సీట్లు వస్తాయని తెలపడంవిశేషం. సీఎన్ఎన్–న్యూస్18 చానల్ కూటమికి 19–22 సీట్లు వస్తాయని తెలిపింది. పి–మార్క్ కూడా 19–22 ఎంపీ సీట్లు కూటమికే వస్తాయని పేర్కొనగా.. జన్ కీ బాత్ మాత్రం 12–15 సీట్లు వస్తాయని తెలిపింది.

కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పూర్తిసమన్వయ సహకారాలతో పనిచేశాయని.. అధికారపక్షంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఓట్ల రూపంలో మార్చుకోవడంలో విజయం సాధించాయని 'ఇండియాటుడే' చర్చలో పలువురు విశ్లేషకులు అభిప్రాయపడడం గమనార్హం.

**కొన్ని అటు.. కొన్ని ఇటు!**

రాష్ట్ర స్థాయిలో కొన్ని సర్వే సంస్థలు కూటమికి విజయాన్ని పేర్కొనగా మరి కొన్ని వైసీపీకి అనుకూల ఫలితాలు వెలువరించాయి. ఈసారి ఊరూ పేరూ లేని అనేక సంస్థలు ఎగ్జిట్ పోల్స్ పేరుతో సర్వేల వివరాలు ప్రకటించడంతో వాటిని చూసేవారు అయోమయానికి గురయ్యారు.

ఇందులో గత ఎన్నికల నుంచి సర్వే ఫలితాలు ప్రకటిస్తున్నవి కొన్ని మాత్రమే ఉన్నాయి. ఉదాహరణకు కేకే సర్వే అనే సంస్థ గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్‌లో సూచించింది. ఆ పార్టీకి 140 వస్తాయని తెలుపగా.. ఓట్ల లెక్కింపులో 151 వచ్చాయి. అదే సంస్థ ఈసారి కూటమికి 161 సీట్లు వస్తాయని ప్రకటించింది.

## ముగిసిన సార్వత్రిక ఎన్నికల ఏడో దశ పోలింగ్

దేశంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ క్రతువు ముగిసింది. ఈసారి దేశంలో 7 విడతల్లో సార్వత్రిక ఎన్నికలు జరగ్గా, నేడు చివరిదైన ఏడో దశ పోలింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పించారు. సాయంత్రం 5 గంటల వరకు 58.34 శాతం పోలింగ్ నమోదైంది.

చివరి దశలో ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం పరిధిలోని 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. అదే సమయంలో ఒడిశా అసెంబ్లీలో 42 స్థానాలకు కూడా పోలింగ్ జరిపారు. కాగా, అన్ని దశలకు కలిపి జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## చంద్రబాబు, పవన్ కు భారీ మెజారిటీ... లోకేశ్ గెలుపు

ఆరా సంస్థ అధినేత షేక్ మస్తాన్ ఏపీ ఎగ్జిట్ పోల్స్ వెల్లడించారు. ఆరా సంస్థ తరపున ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మస్తాన్... ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ అంచనాలను వెలువరించారు.

గత ఎన్నికల్లో రెండు చోట్లా ఓడిపోయిన జనసేనాని పవన్ కల్యాణ్ ఈసారి ఎన్నికల్లో పిఠాపురం నుంచి భారీ మెజారిటీతో నెగ్గి అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారని అంచనా వేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు భారీ మెజారిటీతో నెగ్గడం ఖాయమని, అదే విధంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి నుంచి విజయం సాధించి తొలిసారి అసెంబ్లీలో ఎంట్రీ ఇవ్వనున్నారని 'ఆరా' మస్తాన్ వివరించారు.

ఇక, హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ కొడతాడని అంచనా వేశారు. బాలయ్యకు మంచి మెజారిటీ వస్తుందని అన్నారు.

అయితే... ఓవరాల్ అంచనాల ప్రకారం ఏపీలో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ 94 నుంచి 104 స్థానాలు గెలుచుకోవచ్చని, టీడీపీ కూటమికి 71 నుంచి 81 స్థానాలు లభిస్తాయని మస్తాన్ వివరించారు.

అదే సమయంలో లోక్ సభ ఎన్నికల్లో వైసీపీకి 13 నుంచి 15 స్థానాలు, టీడీపీ కూటమికి 10 నుంచి 12 స్థానాలు వస్తాయని అంచనా వేశారు.

## తెలంగాణలో మరో పదేళ్లు రేవంత్ ప్రభుత్వమే ఉంటుంది

- మొదటి పేజి తరువాయి

సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. రాదనుకున్న తెలంగాణ వచ్చిందన్నారు. సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని అసెంబ్లీ సాక్షిగా మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. వచ్చిన తెలంగాణలో పదేళ్ల పాటు కేసీఆర్ అనేక మోసాలు చేశారని దుయ్యబట్టారు. చావు నోట్లో ఎవరు తలకాయ పెట్టలేదన్నారు.కేసీఆర్ తీసుకొచ్చిన అన్ని పథకాల్లో గోల్ మాల్ జరిగిందన్నారు మంత్రి. గొర్రెల స్కామ్ రూ.7 వందల కోట్లు కాదని.. రూ. 4 వేల 5 వందల కోట్లు అని చెప్పారు. లిక్కర్ స్కామ్ తో కవిత తెలంగాణ పరువు తీశారని విమర్శించారు. బతుకమ్మల చాటున లిక్కర్ వ్యాపారం చేశారని ఫైరయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాదన్నారు. జూన్ 4 తర్వాత బీఆర్ఎస్ కనుమరుగవడం ఖాయమన్నారు. మరో పదేళ్లు తెలంగాణలో రేవంత్ ప్రభుత్వమే ఉంటుందని మంత్రి చెప్పారు.

## చంద్రబాబు ఏ దేశం వెళ్లాడు... ఏ దేశం నుంచి తిరిగొచ్చాడు?

- మొదటి పేజి తరువాయి

తర్వాత తిరిగొచ్చాడని... అయితే చంద్రబాబు ఏ దేశానికి వెళ్లాడు, ఏ దేశం నుంచి తిరిగొచ్చాడు? అనేది మిలియన్ డాలర్ క్వశ్చన్ అని వ్యాఖ్యానించారు.

"చంద్రబాబు శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి విదేశాలకు బయల్దేరి వెళ్లాడు. దుబాయ్ లో దిగాడనేది ఒక సమాచారం. మరి దుబాయ్ నుంచి 10 రోజుల పాటు ఏ దేశానికి వెళ్లాడు? చంద్రబాబు వైద్య పరీక్షల కోసం విదేశాలకు వెళ్లాడని ఒక ఎల్లో మీడియా పత్రికలో రాశారు. మరో ఎల్లో మీడియా పత్రికలో ఏమో... ఎన్నికలతో తలమునకలైన చంద్రబాబు సేదదీరేందుకు విదేశాలకు వెళ్లాడని రాశారు. సరే... చంద్రబాబు తిరిగొచ్చారు... ఫలానా దేశం నుంచి తిరిగొచ్చినట్టు ఆ పత్రికల్లో రాశారా అంటే అదీ లేదు! కానీ, ఏ దేశం నుంచి వచ్చాడో కానీ చంద్రబాబు శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగాడు... ఏమిటింత రహస్యం? ఆ పర్యటన వివరాలు ఇంత గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఏమిటి అని అడుగుతున్నా! దిక్కుమాలిన ప్రతిపక్ష నేతగా ఉన్నాడు కాబట్టి చంద్రబాబు ఎక్కడికి వెళ్లాడన్నది రాష్ట్ర ప్రజల్లోనూ ఆసక్తి ఉంది.

మేం ఏదైనా మాట్లాడితే గగ్గోలు పెట్టే తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ సోషల్ మీడియా మేం ఇన్నిసార్లు అడుగుతున్నా ముందుకు రావడం లేదేంటి? చంద్రబాబు ఏ దేశం వెళ్లాడో తెలియదు, వైద్య పరీక్షల కోసం వెళ్లాడో, సేదీరేందుకు వెళ్లాడో కూడా తెలియదు. లేకపోతే, పెట్టుబడులు ఆకర్షించడం కోసం వెళ్లాడో తెలియదు, పెట్టుబడులు పెట్టడం కోసం వెళ్లాడో తెలియదు.

నల్లధనం అంతా తీసుకెళ్లి ఏ దేశంలో అయినా పెట్టాడేమో అది కూడా తెలియదు. దోచుకున్న డబ్బంతా తీసుకెళ్లి ఏ దేశంలో అయినా దాచాడేమో అది కూడా తెలియదు" అంటూ జోగి రమేశ్ విమర్శనాస్త్రాలు సంధించారు.

## తెలంగాణలో నువ్వా నేనా!

- మొదటి పేజి తరువాయి

మై యాక్సిస్ సంస్థ తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 43 శాతం ఓట్లను సాధిస్తుందని అంచనా వేసింది. బీజేపీ 7–10 స్థానాలను కైవసం చేసుకుంటుందని సీఎన్ఎన్ సంస్థ తెలిపింది.

**బీఆర్ఎస్ 9 నుంచి 0కు**

రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని మూటగట్టుకోనుందని దాదాపు అన్ని సర్వే సంస్థలు అంచనా వేశాయి. పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ ఆ పార్టీ ఓటమి పాలవ్వనుందని దాదాపు అన్ని సంస్థలు తేల్చి చెప్పాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అత్యధికంగా 9 స్థానాలు సాధించిన గులాబీ పార్టీ.. ఈసారి అన్నిచోట్ల మూడో స్థానానికి పరిమితం కానుందని వివరించాయి. ఒక్క సీఎన్ఎన్ మాత్రమే బీఆర్ఎస్ 2–5 స్థానాలు సాధించే అవకాశముందని పేర్కొంది.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 01,** హనుమాన్ జయంతి సందర్భంగా ఐ టి డి ఎ రోడ్డు లో గల, అభయాంజనేయ స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు కళ్యాణ మహోత్సవంలో పుర ప్రముఖులు, మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎంపి పోరిక బలరాం నాయక్ హాజరయ్యి దేవతామూర్తుల కు వస్త్రాలు సమర్పించారు, బోగాల శ్రీనివాస్ రెడ్డి 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, కళ్యాణం నిర్వహించిన వారిలో విష్ణు మొలకల రాంప్రసాద్, రేపాక రాంబాబు, మరియు తదితరులు ఉన్నారు, మాజీ మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ తో పాతు తాండ్ర నరసింహారావు , భూక్య రంగ ,భజన సతీష్, రాచమల్ల రాము, అన్నం రాంరెడ్డి, అన్నం వెంకటేశ్వర రెడ్డి ,ఎడారి ప్రదీప్ మార్కెట్ వినోద్ , వసంతాల రాజేశ్వరి, కళ్యాణి తిరుపతయ్య దేవకి తుమ్మల రాణి తదితరులు హనుమాన్ జయంతి లో పాల్గొన్నారు,

## బట్టుపల్లి శ్రీను ఆశయ సాధన తో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

- ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)





**సి కే న్యూస్ (సంపత్) జూన్ 01:** అమరజీవి భువనగిరి పట్టణ మాజీ కార్యదర్శి, సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బట్టుపల్లి శ్రీనివాస్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.శనివారం సింగన్నగూడెం చౌరస్తాలో బట్టుపల్లి శ్రీనువాస్ 13వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..బట్టుపల్లి శ్రీనివాస్ ప్రజా జీవితంలో నిరంతరం ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తిగా ప్రజల హృదయాల్లో నిలిచారని స్థానికంగా ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం ఆమరణ నిరాహార దీక్షతోపాటు ప్రజలు ఎక్కడ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాల నిర్వహించిన నాయకుడని వారు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భటంగా నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇప్పటికీ నిర్మాణం పూర్తికాక అరకోర వసతులతో ఉన్నాయని లబ్ధిదారులను ఎంపిక చేసిన ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం,డ్రైనేజీ సౌకర్యం కల్పించి ప్రజలకు ఇండ్లను అప్పగించవలసిన బాధ్యత ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని వారు అన్నారు. అదేవిధంగా బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి రానున్న రోజులలో ప్రజా పోరాటాలను ఉదృతం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ..గతంలో పేద ప్రజలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని బట్టుపల్లి శ్రీనివాస్ చేసిన పోరాటం ఫలితంగా అనేకమందికి ఇంట్లో ఇళ్ల స్థలాలు ఇచ్చిన పట్టా కాగితాలు ఇవ్వకపోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అదేవిధంగా సిపిఎం పార్టీ నిర్మాణంలో ప్రజాసంఘాలను ఏర్పాటు చేయడంలో బట్టుపల్లి శ్రీనివాస్ పాత్ర గొప్పదని వారు కొనియాడారు. ఈ నేపథ్యంలో బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం నేటితరం యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పోరాటాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.వీరితో పాటు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గద్దె నరసింహ, గంధమల్ల మాతయ్య,బందెల ఎల్లయ్య,వనం రాజు,దండు గిరి, ఓవల్దాస్ అంజయ్య, అనాజిపురం మాజీ సర్పంచ్ ఎదునూరి మల్లేష్, ఎంపీటీసీ గునుగుంట్ల శ్రీనివాస్, సంగు వనిత,కోలుపుల కృష్ణ,దండు పద్మారావు,దండు యాదగిరి,బ్రహ్మం,రవి కొలుపుల వివేక్,చింతల శివ, బాలమని,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ నిర్మాణాలు







**సి కె న్యూస్ పటాన్చెరు నియోజకవర్గం/**పటాన్చెరు నియోజకవర్గం లోని ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో మైత్రి వెంచర్ లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు ఈ విషయంపై పంచాయతీ అధికారి ఆ నిర్మాణాలపై నోటీసులు జారీ చేసిన వాళ్లు పట్టించుకోవడం లేదు పైగా పెద్ద పెద్ద లీడర్లతో ఫోన్లు చేయించి లీడర్ల బంధువుల పేర్లు చెప్పి అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఇదేమని ప్రశ్నిస్తే మిమ్మల్ని ట్రాన్స్ఫర్ చేస్తాము సస్పెండ్ చేపిస్తామని బెదిరింపులకు దిగుతున్నారు మైత్రి వెంచర్లో 20 ఫీట్ల రోడ్లు మాత్రమే ఉన్నాయి జి ప్లస్ టు కు బదులు ఐదు ఆరు అంతస్తులు నిర్మాణం చేపడుతున్నారు. రోడ్లకు తగ్గట్టుగా నిర్మాణాలు చేపడితే ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా ఉంటుందని ప్రజలు విన్నవించుకుంటున్నారు విచ్చలవిడిగా నిర్మాణాలు చేసి 20 సీట్ల చిన్న రోడ్లలో ఎలా జనాలు తిరుగుతారు డ్రైనేజీ కూడా సక్రమంగా లేదు విచ్చలవిడిగా వదిలేశారు పక్కనే ఉన్న చేపల చెరువులోకి డ్రైనేజీ వదిలేశారు వెంచర్ చేసే టప్పుడే డ్రైనేజీకి ఒక ప్లాను ఉంటుంది ఆ ప్లాను కూడా తుంగలో తొక్కేసి విచ్చలవిడిగా నిర్మాణాలు చేపడుతున్నారు ఈ వెంచర్లో ఒక పార్కు స్థలం కానీ గుడి స్థలం కానీ ఒక బడి స్థలం కానీ వదలకుండా ఇష్టానుసారంగా ప్లాట్లు చేశారు కనీసం రోడ్లు కానీ డ్రైనేజీ కానీ గ్రామపంచాయతీకి ఇంతవరకు రిజిస్టర్ చేయలేదు అలాంటప్పుడు గ్రామపంచాయతీ ఏ విధంగా డ్రైనేజీ పైన గాని రోడ్ల పైన గాని ఎలా చర్యలు తీసుకుంటారు కనీసం వెంచర్ చేసేటప్పుడు ఎన్ని ప్లాట్లు ఉన్నాయి ఎన్ని కుటుంబాలు వస్తాయి అని ఆలోచన లేకుండా ఇస్తాను సారంగా పార్కు తరాలు కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్మేస్తే కనీసం పిల్లలు ఆడుకోవడానికి కూడా స్థలం లేకుండా పోయింది పక్కనే ఉన్న చెరువులోకి మురికినేరు పోతుంటే ఆ చెరువుపై ఆధారపడి 42 మంది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి మురికి నీరు ప్రవహించడంతో ఆ చెరువులోని చేపలు అన్నీ చచ్చిపోయి వాళ్లకు జీవనోపాధి లేకుండా పోతుంది దయచేసి పంచాయతీ అధికారులు గానీ మండల అధికారులు గానీ జిల్లా అధికారులు గానీ దీనిపై స్పందించి మైత్రి వెంచర్లో జి ప్లస్ 2 కు మించి పర్మిషన్ ఇయ్యకుండా ఆపవలసిందిగా ప్రజలు కోరుతున్నారు ముఖ్యంగా చెరువు పై ఆధారపడే ఆ కుటుంబాల పైన శ్రద్ధ చూపించి ఆ మెరుగనీరు పోకుండా ఆపవలసిందిగా కోరుతున్నారు అలాగే ఈ అక్రమ నిర్మాణం అరికట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు గతంలో పంచాయతీ అధికారి నోటీసులు ఇచ్చిన ఆ బిల్డర్లు పెద్ద లీడర్ల పేర్లు చెప్పి వాళ్ళ బంధువుల పేర్లు చెప్పి గ్రామపంచాయతీ అధికారులను మండల అధికారులను బెదిరిస్తున్నారని జనాలు ఆపోతున్నారు ఇకపైన ఇలాంటి బెదిరింపులకు భయపడకుండా పంచాయతీ అధికారులు జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు



## శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజన బాస్కర్ దంపతులు...





**సి కే న్యూస్ (సంపత్) జూన్ 01:** ఆలేరు మున్సిపల్ పరిధి బీసీ కాలనిలో శనివారం నాడు హనుమాన్ జయంతి పురస్కరించుకొని బీజన భాస్కర్ దంపతులు శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారికి విశేష అభిషేకం జరిపి రుద్రాహవనం,మన్య సూక్త హెూమాలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మ ఋషి సిద్ధాంతి అర్చకులు రాపోలు ప్రకాష్ రాపోలు సతీష్ మరియు ఎర్ర శ్రీను దంపతులు బీసీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణి కార్మికుని ఔదార్యం పెద్దిపల్లి వలస గోత్తి కోయల గ్రామంలో దుస్తుల పంపిణీ.



**సి కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 01,** ఓసి 2 డి సి ఎలక్ట్రికల్ సెక్షన్ లో ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తున్న డి వెంకటేశ్వర్లు తమ తండ్రి దాసరి రాములు జ్ఞాపకార్థం శనివారం మధ్యాహ్నం మణుగూరు మండల పరిధిలోని నిర్వాసిత పెద్దిపల్లి గ్రామంలో వలస గొత్తి కోయల కుటుంబాల మహిళలకు దుస్తులు మరియు 50 మంది గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా దాత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లి దండ్రులతో పాటు తమ పూర్వీకుల జ్ఞాపకార్థం తన శక్తి మేరకు నిరుపేదలకు దుస్తులు మరియు భోజనాలు ఏర్పాటు చేయటం తన బాధ్యతగా గుర్తేరిగి తన కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నానని సింగరేణి నిర్వాసిత పెద్దిపల్లి వలస ఆదివాసీలకు దుస్తులు మరియు భోజనాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది అన్నారు,అన్ని విధాలుగా సహకరించిన సింగరేణి సేవా సమితి సభ్యులకు ఆయన కృతజ్ఞతను తెలిపారు, ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేశ్వర్లు కుమారుడు విశ్వజిత్, విశ్వతేజ,మణిదీప్ సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్, నందు, గ్రామ స్తులు మడకం బాబురావు, రోజా తదితరులు పాల్గొన్నారు.

## శివారెడ్డి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

**ఏజెన్సీ ప్రాంత గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ్..**



**ఖమ్మం / తల్లాడ జూన్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ (ఐఏఎస్) పై ఓ యూట్యూబ్ ఛానెల్ ద్వారా నిరాధార ఆరోపణలు చేసిన అగ్రవర్ణ కుల వ్యక్తి శివారెడ్డిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఏజెన్సీ ప్రాంత గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శివారెడ్డి చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డా చిన్న స్థాయి నుండి పెద్ద ఆఫీసర్ వరకు ఎదుగుతూవుంటే ఓర్వలేని అగ్రవర్ణాల వ్యక్తి శివారెడ్డి ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. తప్పుడు వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని, లేని పక్షంలో అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఆయనపై తప్పుడు ప్రకటనలు చేస్తే తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## కొరత లేకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులను రైతాంగానికి అందుబాటులో ఉంచాలి

- తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 01:** ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతాంగానికి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రాష్ట్రంలో జీలుగు,పచ్చిరొట్టె విత్తనాలు దొరక్క కొన్ని ప్రాంతాల్లో రైతులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ప్రతిఏడూ నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోతున్నారని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారుల ఉదాశీనత, నిర్లిప్తత వల్ల నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను పెర్టిలైజర్ దుకాణదారులు రైతులకు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు.ఫెస్టిసైడ్స్,ఫర్టిలైజర్ షాపులపై నిరంతరం వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ కొనసాగుతుండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాలు,పురుగు మందుల వల్ల రైతులు నష్టపోయిన సందర్భాల్లో షాపు యజమానితో పాటు ఆ ప్రాంత వ్యవసాయ శాఖ అధికారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**టేకులపల్లి కోదండ రామాలయం లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు**



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 1,** ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి లోని కోదండ రామాలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆచార్యులు అజయ్ సాయి చక్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బోడ నిరోషా మంగీలాల్ నాయక్,ఇస్లావత్ రెడ్యానాయక్, ఎంపీటీసీ జాలాది అప్పారావు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గుడిపూడి కృష్ణర్జున్ రావు, నరసింరావు, సదానందం, వేణు గోపాల్, వీరు నాయక్, బోడ ప్రసాద్, గుడిపూడి సబిత, కోదండ రామాలయ కమిటీ సభ్యులు మరియు హనుమాన్ భక్తులు అధిక సంఖ్య పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించారు.

# మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా లక్కారం క్యాంప్ ఆఫీస్ లో రక్తదాన శిబిరం పలు సేవా కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ నాయకులు.





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్1:**చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ఈరోజు జన హృదయ నేత ఆపద్బాంధవుడు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను చౌటుప్పల్ లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకి పలువురికి బ్రెడ్లు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం లక్కారంలోని క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల, అభిమానుల మధ్యన ఆనందోత్సవాలతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బర్త్ డే కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం నరాల బలహీనత వెన్నుముక అంగవైకల్యం గల బాధితులకు 36 మందికి నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి పేద ప్రజలకు దేవుడని ఎంతోమంది కి కూడుగూడు కల్పించిన నాయకుడని అలాంటి నాయకుడు మనకు ఎమ్మెల్యే గా ఉండడం గర్వకారణం అని అన్నారు.ఈ పుట్టినరోజు సందర్భంగా ఆ వెంకటేశ్వర స్వామి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వేములకొండ రాజన్న ఆశీస్సులతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని హనుమాన్ జయంతి సందర్భంగా పలు పలు దేవాలయాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు తాడూరు వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజ్ గౌడ్, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, నారాయణపురం ఎంపీపీ గుత్త ఉమాదేవి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ ఎంపీపీ వాకుండోత్తు బుజ్జి, నారాపురం మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, చౌటుప్పల్ కౌన్సిలర్లు, ఉబ్బు వరమ్మ వెంకటయ్య,కొయ్యడ సైదులు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బుడిగే అరుణ బాలకృష్ణ, అంతటి విజయ బాలరాజ్,సందగళ్ళ విజయ సతీష్, ఎండి బాబా షరీఫ్, బండమీద మల్లేశం, కోర్రగోని లింగస్వామి, నాయకులు చెన్నగోని అంజయ్య, గుండు మల్లయ్య, పాశం సంజయ్ బాబు, ఎండి అన్ను బాయ్, మొగుదల రమేష్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, బొంగు జంగయ్య గౌడ్, బత్తుల విప్లవ్, జెల్లా వెంకటేశం, కంది భూపాల్ రెడ్డి, వరకాంతం జంగారెడ్డి, సురివి శీను, మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, కొండూరు వెంకటయ్య, బక్క శ్రీనాథ్, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్య, ఊదరి నరసింహ, ఊదరి శ్రీనివాస్, గోషిక వినయ్, దీపరాజు,గుర్రం కొండల్, జాల మల్లేష్, సురివి శ్రీనివాస్ గౌడ్, బొమ్మ మైసయ్య, దోర్నాల శ్రీనివాస్ నేత, తీగుళ్ల చంద్రయ్య, కోమటిరెడ్డి అచ్చిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళ, పెద్దగోని రమేష్ గౌడ్, మాదగోని శేఖర్ గౌడ్, రాచకొండ భార్గవ్, కరెంటుతు శ్రీను నాయక్, పిల్లలమర్రి శ్రీనివాస్, సిద్దిపేట శేఖర్ రెడ్డి, ఎండి ఖయ్యూమ్, నల్ల నరసింహ, కేతరాజు అచ్చయ్య, పందుల రాజేష్, రావుల స్వామి, యాస నరసింహారెడ్డి, నల్ల నరేందర్ రెడ్డి, చింతల రవీందర్ రెడ్డి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, 600 మంది పైగా భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి.

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సీనియర్ సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్ కి వినతి పత్రం అందజేత.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 01,**మణుగూరు ఏరియా సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సత్వరమే యూనిఫామ్ అందజేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శనివారం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా అధ్యక్షులు మంగీలాల్ మాట్లాడుతూ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు మ్యాన్ పవర్ సప్లై కాంట్రాక్టర్ హైదరాబాద్ కు చెందిన మురళి మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీ వారి వద్ద సుమారు నూట యాభై మంది వరకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థ ఆస్తులు కాపాడటంలో పర్మినెంట్ గార్డులతో పాటు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని. కాంట్రాక్టర్ మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ ఇప్పటివరకు వీరికి యూనిఫామ్ ఇవ్వలేదని కారణం అడిగితే స్టిచ్చింగ్ చేపిస్తున్నామని వారంలోగా వస్తాయని వచ్చేశాయని కూడా గత నాలుగు నెలలుగా పాత మాటనే వల్లే వేస్తున్నారు, దీంతో గార్డులు పాత బట్టలనే ధరిస్తున్నారని సింగరేణి సంస్థ సెక్యూరిటీ గార్డులు ఇలా చిరిగిన రంగు వెలిసిన యూనిఫామ్ ధరించడం అనేది సంస్థకు కూడా కూడా గౌరవప్రదం కాదని భావిస్తున్నామన్నారు, అలాగే ప్రతినెల వృత్తి పన్ను పేరుపై ఒక్కొక్క గాడు వద్ద నుండి నెలకు 200 రూపాయలు జీతపు కోత విధిస్తున్నారని వీటితోపాటు ఈ క్రింది సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు, ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు అందరికీ విధిగా ఖాకీ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలి, టార్చ్ లైట్లు ఇతర సామాగ్రి కూడా కాంట్రాక్టర్ ఉచితంగానే ఇవ్వాలి. ప్రతి నెల 5వ తేదీ నాటికి వేతనాలు చెల్లించాలి, ఆలస్యమైతే సింగరేణి యాజమాన్యమే నేరుగా చెల్లించాలి , 2024 మార్చి 31వ తేదీ వరకు సి ఎం పి ఎఫ్ డిపాజిట్ స్లిప్స్ ఇవ్వాలి ,దురదృష్టవశాత్తు విధి నిర్వహణలో గాయాలు పాలైతే వారు కోలుకునేంత వరకు మెరుగైన వైద్యంతోపాటు వేతనాలు చెల్లించాలి, వర్షాకాల నేపథ్యంలో షెల్టర్లలో విష సర్పాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి లైటింగ్ ఏర్పాటు చేయాలి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అందరికీ బీమా పథకాలు వర్తింప చేయాలి , మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ బాధ్యులు మణుగూరులో అందుబాటులో ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఇన్ స్పె క్టర్ రాజ నర్సు ,జమేదార్ రాములు సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు డి వీరబాబు, జి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన యువజన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాదగోని శేఖర్ గౌడ్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జూన్1:**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎల్లంబాయి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన యువజన కాంగ్రెస్ కార్యకర్త మరణించగా చౌటుప్పల్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదగోని శేఖర్ గౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ,ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజక వర్గఅధ్యక్షులు రాచకొండ భార్గవ్ , ఎల్లంబావి గ్రామ శాఖ అధ్యక్షులు కంది రవికాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం కొండలు,నాయకులు కంది భూపాల్ రెడ్డి, బిక్షపతి, తొర్పునూరి లింగస్వామి గౌడ్, కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, నాయకులు అశోక్, మాచర్ల సంతోష్, ఏలే మురళి ,గట్టు సాయి, మధు, కొండయ్య ,శివ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.

- అంజి కి అభిషేకాలు,అష్టోత్తరాలు,సిందూర తైలంతో ప్రత్యేక పూజలు.
- భారీగా తరలివచ్చిన భక్తులు.
- మాహా అన్నదానం.




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**మండల,పట్టణ వ్యాప్తంగా ప్రతి వాడలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను అంభరాన్నంటేలా నిర్వహించారు.పట్టణంలోని మెట్టాంజనేయ స్వామి ఆలయం,రాజీవ్ నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో హానుమాన్ నగర్ లోని ప్రసన్నాంజనే స్వామి ఆలయం,అయ్యగారి పేట హానుమాన్ ఆలయాలతో పాటు మండల పరిదిలోని కొత్తూరు,సిద్దారం,గంగారం తదితర గ్రామాలలోని హానుమాన్ ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ,అంభరాన్నంటేలా నిర్వహించారు ఆలయ కమిటీ భాద్యులు.రాజీవ్ నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో చిలుకూరి హారికృష్ణారెడ్డి,దీప్తీ దంపతుల నేతృత్వంలో మందపాటి అనిల్ రెడ్డి ఆద్వర్యంలో వేడుకలు జరగాయి.అంజన్నకు పంచామృతాలు,సిందూరం,తమలపాకులతో అభిషేకాలు ఆలయ పూజారి రామడుగు లుగుధర చార్యులు నిర్వహించి, అష్టోత్తర శత నామావళితో పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్బంగా క్యామా లక్ష్మి,రుత్తుల లక్ష్మి,నిమ్మగడ్డ రజిని,వఖిలిశెట్టి యామిని,రామిశెట్టి రాజేశ్వరి, క్షత్రియ ప్రభావతి ,మందపాటి శారద,పసుమర్తి వెంకటనాగ మహాలక్ష్మిలు హనుమాన్ చాలీసా,శ్రీరామ అష్టోత్తరం పట్టించారు.అనంతరం వేడుకలకు హాజరైన భక్తులకు మాహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా సుమారు 500 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ వేడుకలో అబ్దుల్లా , రామిశెట్టి కృష్ణ,పసుమర్తి కృష్ణారావు,రుత్తుల వెంకటేశ్వరరావు,నిమ్మగడ్డ శ్రీకాంత్,అర్జున్ ,హారి,చరణ్,వర్మ,హారీష్, సాయి, వఖిలిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల జిపఉపాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి బ్యాచ్ 2000 -2001సంవత్సరం విద్యార్థులు శనివారం రోజు లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముందుగా ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు వెళ్లి అక్కడ తాము నేర్చుకున్న విద్యను గురువులు అందించిన క్రమశిక్షణను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులందరూ వారి గురువులను ఘనంగా సత్కరించడం జరిగింది.గత స్మృతులు నెమరు వేసుకుంటూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఆర్సీఎం చర్చ్ వార్షికోత్సవం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 01,** ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలం కొత్త తండా గ్రామపంచాయతీ మాలపల్లి గ్రామంలో పరిశుద్ధ మేరీ మాత మందిర 5వ వార్షికోత్సవం ఆర్ సీఎం చర్చ్ ఫాదర్ తుంపాటి అగస్టిన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది... యొక్క వార్షికోత్సవానికి రెండు జిల్లాల నుండి 10 మంది మత గురువులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు....మాలపల్లి ఆర్.సి.యం చర్చ్ సంఘ చిన్నారులు నృత్యం చేస్తూ అలరించారు .అనంతరం గురువులను శాలువలతో ఘనంగా సత్కరించిన ఆర్ సీఎం చర్చి సంఘం వారుయొక్క వేడుకల్లో, ఆర్ సీఎం పెద్దలు దాసరి గురుస్వామి, కుమ్మరి సామెల్, ముచ్చ సుధాకర్, అంతోటి నాగేశ్వరరావు, గుమ్మడి కొమరయ్య, గొల్ల రాజేష్, అంతోటి రాము, గొల్ల నాగరాజు, కనకరాజు, కొరివి సురేష్, మేడికొండ చందర్ రావు,కన్య స్త్రీలు, సంఘ పెద్దలు, ఉపదేశులు, యువత, కోయగూడెం, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్, సులానగర్, గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని కలిసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**చేగుంట జూన్ 01 ( సి కే న్యూస్)**మెదక్ జిల్లా చేగుంట మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోల్కొండ కిషన్ రావు దేశముఖ్ శ్రీ వెంకటరామిరెడ్డి మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ని మర్యాదపూర్వకంగా కలిసి అఖండ మెజార్టీతో గెలిచి పార్లమెంట్లో మెదక్ ప్రజల సమస్యలు వినిపించాలని కోరుతున్నామన్నారు అదేవిధంగా జూన్ 4న అఖండ మైన మెజారిటీతో మెదక్ లో గెలిచి ప్రజలకు నూతన ఎంపీగా పని చేస్తారని ఆ భగవంతుడు వారి కి అండగా ఉండి పెద ప్రజలకు పనిచేసే నాయకుడు వస్తాడని ఆశిస్తున్నామని తెలిపారు వారి నివాసంలో మర్యాదపూర్ పూర్వకంగా కలసి ఆర్థిక శుభాకాంక్షలు అందజేశాము తెలిపారు

# ఓబి లలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి :ఐ ఎఫ్ టి యు




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 1,**మట్టి వెలికితీత సింగరేణి ఓబీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎస్ సి సి డబ్ల్యూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం కోయగూడెం(కె ఓసీ )ఓబీలో కార్మికులతో జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది.

అనంతరం ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కె సారంగపాణి,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్ సి సి డబల్యు యూ )కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వరావు,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ లు మాట్లాడుతూ కార్మికుల పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని,8 గంటల పని విధానం అమలు చేయాలని, పి ఎఫ్,సి ఎం పీ ఎఫ్ అమలు చేయాలని,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కార్మికులకు నాణ్యమైనభో జనసౌకర్యంకల్పించాలని,రక్షణ సౌకర్యాలు కల్పించాలని,ప్రతినెల 10వ తేదీలోపు వేతనాలను ఇవ్వాలని, వారు డిమాండ్ చేశారు.ఓబి లలో పనిచేస్తున్న కార్మికులు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరోపక్క సరైన సమయానికి జీతాలు రాక ఇఎంఐ లు,నెలవారి వాయిదాలు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందుల్ని కార్మిక వర్గం ఎదుర్కొంటుందని వారు అన్నారు. ఒకపక్క జేబీసీసీఐ లో గత సిఎండి శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో సంతకాలు పెట్టి ఇప్పటివరకు సింగరేణిలో జేబీసీసీఐ వేతనాలని అమలు చేయకుండా అడ్డుకట్ట వేస్తున్నారని తక్షణమే ఆ సమస్యను పరిష్కరించి జేబీసీసీఐ వేతలని అమలు చేయాలని వారు కోరారు.ఓబి లలో కార్మికులు రాత్రింబవళు కష్టపడి మట్టి తీస్తే కనీసం నాణ్యతలేని భోజనాలను సప్లై చేయడం వల్ల అనేక మంది కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి కార్మికులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేయూత.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 01,** ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండల కేంద్రంలోని గంగబజార్ నిరుపేద కుటుంబానికి చెందిన సుతారి వర్కర్ సాదు మురళి వడ దెబ్బతో గత వారం రోజుల క్రితం మృతి చెందడం జరిగినది. తన దశదిన కర్మలకు బి అర్ ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ సహకారంతో గణేషన్న యువ సైన్యం తమ వంతు సహాయంగా యాభై కేజీల బియ్యం,3000 వేల రూపాయలు మృతుడి తల్లి సాదు తిరుపమ్మ కు ఆర్థిక సహాయం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో నీలారపు సంపత్,రేఖ యాకయ్య,పోతుగంటి గణేష్, దావా శ్రీకాంత్,తోట గోపి,కంబాల లెనిన్,చిన్నాల గణేష్,మండ నవీన్, కీర్తి ఉదయ్, మందుల గణేష్, మబ్బు ప్రశాంత్, అబ్బనబోయిన యకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ బలరామ్ కు ఐఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు.

- సింగరేణి సంస్థ కూడా అత్యుత్తమ పనితీరు అవార్డు బహూకరణ.
- ముస్సోరీలో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జూన్ 1,**
సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి ట్రిపుల్ ఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెన్స్ అవార్డు 2024 ను ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తరఫున డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్ ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు. ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు.ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతేకాదు 35,700 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వారు ఆయనకు వ్యక్తిగతంగా "పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు -2024 ను" బహుకరించారు.అలాగే కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్సలెంట్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ (ఎం ఎస్) టి. సురేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ఎన్ భాస్కర, డీజీఎం(ఐఈ) సిహెచ్ సీతారాంబాబు, ట్రిపుల్ ఐ ఈ గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ లోని ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని, సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందుతాయని, ఈ స్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సి అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# చౌటుప్పల్ లో టీపీసీసీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జూన్ 1:** మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోనీ లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మండల, మున్సిపాలిటీ సమక్షంలో టీపీసీసీ సోషల్ మీడియా ఆద్వర్యంలో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జగన్ నాయక్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి ,మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి , మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ,గ్రామ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ పనులను పూర్తి ఏకాగ్రత్తతో నిర్వర్తించాలి...




- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంత్ కే.జెండగే

**సి కే న్యూస్ (సంపత్) జూన్ 01:** కౌంటింగ్ పనులను పూర్తి ఏకాగ్రత్తతో నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంత్ కే.జెండగే కౌంటింగ్ సిబ్బందికి సూచించారు.ఈనెల 4 న స్థానిక అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో 14- భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం సంబంధించి 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన కౌంటింగ్ పనుల దృష్ట్యా శనివారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం కౌంటింగ్, ఇటిపిబిఎస్ కౌంటింగ్ విధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రెండవ విడుత శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.కౌంటింగ్ నిర్వహణ పూర్తి ఏకాగ్రతతో నిర్వర్తించాలని, ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టరు వారికి సూచించారు.శిక్షణా కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జనగాం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు పింకేశ్ కుమార్, ఇబ్రహింపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.అనంతరెడ్డి,జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహనప్రసాద్, జిల్లా లీడ్ మేనేజరు రామకృష్ణ, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత పొగాకు , గుట్కాలు,నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు




- గుట్కా అమ్ముతున్న షాపు యజమాని పై కేసు నమోదు చేసిన
- ఎస్సై రామాంజనేయులు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 01:** నిషేధిత పొగాకు గుట్కాలు అమ్మితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు అన్నారు సూర్యాపేట జిల్లా పోలీస్ అధికారి రాహుల్ హెగ్డే వారి ఆదేశాల మీరకు మఠంపల్లి మండల కేంద్రంలోని కిరానా షాపులు టీ స్టాల్ లు, పాన్ షాపుల నందు తెలంగాణ ప్రభుత్వం నిషేదించబడిన పొగాకు, గుట్కా ఉత్పత్తులను అమ్ముతున్నారు అనే నమ్మదగిన సమాచారం మేరకు శనివారం ఎస్సై రామాంజనేయులు కిరానా షాపుల ను టీ స్టాల్ లను, పాన్ షాపులను తనికీ చేయగా మఠంపల్లి ప్రధాన రహదారి లోని జానపహాడ్ రోడ్డు నందు ఉన్న బిస్మిల్లా పాన్ షాపులో నిషేదించబడిన పొగాకు ఉత్పత్తులను పట్టుకొని షాపు ఓనర్ అయిన షేక్ సుభాని తండ్రి జానిమియా, వెంకట్రాంపురం గ్రామం మేళ్ళచెర్వు మండలం అనునతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అదేవిధంగా మఠంపల్లి మండలంలోని అగ్రికల్చర్ అధికారులతో కలిసి విత్తనాల షాపులను తనిఖీ చేయడం జరిగింది. ఎస్సై రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలోని డీలర్లు షాప్ యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు విస్తరించినట్లయితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య తలెత్తితే నేరుగా ఈ కింది నెంబర్లను సంప్రదించాలి

విద్యుత్ శాఖ ,ఏడిఈ కోటేశ్వరరావు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 01,**
ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం ,ఫ్యూస్ ఆఫ్ కాల్స్ తదితర ఏ విద్యుత్ సమస్య వచ్చిన ఈ కింది అధికారుల నెంబర్లకు నేరుగా ఫోన్ చేసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోగలరని ఏ డి ఈ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.
ఇల్లందు టౌన్- అధికారులు సెల్: 9491075367,9440814145
ఇల్లందు రూరల్- అధికారుల సెల్: 9848792554,9440814146
గుండాల -అధికారుల సెల్: 9963039874,,7901678190

# ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ, వంగపల్లి ఆంజనేయస్వామి.....



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 1,** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో స్థానిక ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద శనివారం ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్ పావని దంపతుల పెళ్లి రోజు అలాగే ఐ వి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్ర శేఖర్ జన్మదినం సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,సిద్దిపేట జిల్లా ఐ వి ఎఫ్ యూత్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్,గజ్వేల్ పట్టణ ఐ వి ఎఫ్ అధ్యక్షులు కైలాస ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకులు బ్రాహ్మణపల్లి బిక్షపతి,లయన్ నాగెందర్,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# ధర్మోజిగూడెంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు:

**- యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జువ్వి నర్సింహ్మా ఆధ్వర్యంలో కేక్ కటింగ్**



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్ 1** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జువ్వి నర్సింహ్మా ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. జువ్వి నర్సింహ్మా కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. అతి త్వరలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊదరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాకోజి సతీష్, ఊదరి శంకర్, ఊదరి పోషయ్య, బద్రి రామలింగం, వంగూరి సురేష్, ఐతరాజ శివ, ఐతరాజు శ్రీకాంత్, జంగం సందీప్, ఏనుగు నవీన్ రెడ్డి, ఊదరి వేణు, బద్రి మధు, వల్లబోతు మధు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య కళ్యాణము

**మట్టపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి**



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 01:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహక్షేత్రము నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణము దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, బ్రహ్మాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణా చార్యులు, అంజినేయాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి వారలచే శాస్త్రోక్తముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణములో పీటలపై సాయికృష్ణ, సాయి తేజశ్విని దంపతులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానంలో హనుమాన్ జయంతినీ ఘనంగా నిర్వహించారు
హనుమాన్ జయంతి సందర్భముగా శ్రీ అంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తముగా దేవాలయ అర్చకులు సి. హెచ్ పద్మనాభాచార్యులు వారలచే ప్రాత: కాలము నుండి పంచామృత అభిషేకములు, సహస్త్ర అష్టోత్తర సహిత నాగవల్లి దళార్చన, తదుపరి నీరాజన మంత్రపుష్పము, భక్తులు పానకం, వడపప్పు ప్రసాదము వితరణ జరిగినది. ఇట్టి కార్యక్రమములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చందమ్మకు నివాళులర్పించిన మారెళ్ళ మల్లికార్జున్ రావు, తాళ్ల జోసెఫ్..




**ఖమ్మం / తల్లాడ జూన్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన అంగన్ వాడి ఆయా ఇస్నపల్లి చందమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు, అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ ఆమె మృత దేహానికి పూలమాలలువేసి నివారణ అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, రామయ్య, ఇశ్నపల్లి వెంకటయ్య, జి. వెంకటరత్నం, ఇస్నపల్లి హనుమయ్య తదితరులు ఉన్నారు.

# శ్రీ లిశ్రీ శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలిలో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు




**సికె న్యూస్ ప్రతినిధి: రాజ్ కుమార్ జూన్, 02** ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీలో ఘనంగా హనుమాన్ జయంతి పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు .ఆలయ చైర్మన్, వారణాసి వంశీ ,సెక్రెటరీ ప్రసన్న కృష్ణ, ట్రెజరర్ హేమ సుందర్ రావు, అడ్వైజర్ వెంకటస్వామి, యాదగిరి రెడ్డి ట్రస్ట్ సురేందర్ రెడ్డి, రోహిత్ రెడ్డి మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగపూర్ లో నమోదైన ఉష్ణోగ్రత 56 డిగ్రీలు కాదన్న ఐఎండీ

## ఇటీవల దేశంలో మండిపోతున్న ఎండలు

## నిన్న నాగపూర్ లో 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు వార్తలు

## సెన్సర్ల లోపం కారణంగానే తప్పుడు ఉష్ణోగ్రతలు చూపించినట్టు ఐఎండీ వెల్లడి



గత కొన్ని రోజులుగా దేశంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిన్న మహారాష్ట్రలోని నాగపూర్ లో రికార్డు స్థాయిలో 56 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు వార్తలు వచ్చాయి. దీనిపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వివరణ ఇచ్చింది. నాగపూర్ లో నమోదైంది 56 డిగ్రీలు కాదని స్పష్టం చేసింది. అక్కడ ఏర్పాటు చేసిన వాతావరణ సెన్సర్లు సరిగా పనిచేయకపోవడం వల్లే ఈ పొరపాటు జరిగిందని ఐఎండీ వెల్లడించింది. నాగపూర్ లో తాము నాలుగు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్స్ (ఏడబ్ల్యూఎస్)ను ఏర్పాటు చేశామని, అందులో ఒకటి 56 డిగ్రీలు చూపించగా, మరొకటి 54 డిగ్రీల ఉష్ణోగ్రతను చూపించిందని, కానీ మరో రెండు ఏడబ్ల్యూఎస్ లలో 44, 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు చూపించాయని ఐఎండీ వివరణ ఇచ్చింది.

ఈ ఎలక్ట్రానిక్ సెన్సర్లు ఒక్కోసారి ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఉష్ణోగ్రతలను తప్పుగా చూపిస్తుంటాయని, నాగపూర్ లోనూ అదే జరిగిందని... ఒక వెదర్ స్టేషన్ లో 56, మరో వెదర్ స్టేషన్ లో 54 డిగ్రీలు నమోదైందని తెలిపింది.

# 12 సీట్ల వరకు గెలుస్తాం: మంత్రి కోమటిరెడ్డి

### కాంగ్రెస్ 9 నుంచి 12 లోక్ సభ స్థానాలు గెలుస్తుందని జోస్యం

### 4వ తేదీ తర్వాత బీఆర్ఎస్ అనే పార్టీయే ఉండదని వ్యాఖ్య

### సోనియాపై అనుచిత విమర్శలు చేసిన కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పారన్న మంత్రి



రాత్రికి ఎగ్జిట్ పోల్స్ రాబోతున్నాయని... కాంగ్రెస్ పార్టీ 9 నుంచి 12 లోక్ సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఈ నెల 4వ తేదీన ఫలితాలు వచ్చాక బీఆర్ఎస్ అనే పార్టీయే ఉండదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర దశాబ్ది అవతరణ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. తమ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీపై అనుచిత విమర్శలు చేసిన కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.

# మిచెల్ ఒబామాకు మాతృవియోగం!



అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇంట విషాదం నెలకొంది. మాజీ ప్రథమ మహిళ, ఒబామా భార్య మిచెల్ ఒబామా తల్లి మరియన్ రాబిన్సన్ శుక్రవారం కన్నుమూశారు.
ఆమెకు ప్రస్తుతం 86 ఏళ్లు. ఆమె మృతి విషయాన్ని బరాక్, మరియన్ కుటుంబ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. బరాక్ ఒబామా అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కుమార్తె, అల్లుడితో కలిసి ఎనిమిదేళ్లు మరియన్ రాబిన్సన్ వైట్‌హౌస్‌లోనే ఉన్నారు. ఒబామా ఇద్దరు పిల్లలు మాలియా, సాషా సంరక్షణను ఆమే చూసుకున్నారు. మరియన్‌ను కుటుంబ సభ్యులు ముద్దుగా 'మొదటి బామ్మ' అని పిలుచుకుంటారు. ఇక మరియన్ మృతితో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న పలువురు మరియన్ మృతికి సంతాపం తెలుపుతున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. ఇక షికాగోలో 1937లో జన్మించిన రాబిన్సన్ ఆ ఇంట్లో ఏడుగురు పిల్లలలో ఒకరు. ఆమె యుక్తవయసులో ఆమె తల్లిదండ్రులు విడిపోయారు. నల్ల జాతీయులు కావడంతో యునైటెడ్ స్టేట్స్‌లో జాతి వివక్ష ఎదుర్కొన్నారు. ఆమె తండ్రి చర్మం రంగు కారణంగా యూనియన్‌లో చేరడానికి, పెద్ద నిర్మాణ సంస్థలలో పని చేయడానికి అనుమతించబడలేదు. అయినప్పటికీ, బరాక్ ఒబామా మొదటి నల్లజాతి అమెరికా అధ్యక్షుడైనప్పుడు ఆమె తన కుమార్తె, అల్లుడితో కలిసి శ్వేతసౌధం చేరుకున్నారు. రాబిన్సన్ 1960లో వివాహం చేసుకున్నారు. ఆమెకు మిచెల్ ఒబామా సహా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె ఉపాధ్యాయురాలిగా, కార్యదర్శిగా కూడా పనిచేశారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పిన్నెల్లి పిటిషన్ ను విచారించిన హైకోర్టు... సీఐ నారాయణస్వామిపై వేటు

### పల్నాడు జిల్లాలో పోలింగ్ రోజున అల్లర్లు

### సీఐ నారాయణస్వామి శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమయ్యాడన్న పిన్నెల్లి

### పిన్నెల్లి పిటిషన్ పై నేడు విచారణ చేపట్టిన ఏపీ




ఇటీవల పోలింగ్ నేపథ్యంలో కారంపూడి సీఐ నారాయణస్వామి తనపై తప్పుడు కేసులు నమోదు చేశాడంటూ మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఏపీ హైకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. శాంతిభద్రతలు కాపాడడంలో సీఐ విఫలమయ్యాడని ఆరోపించారు. పిన్నెల్లి పిటిషన్ పై నేడు విచారణ చేపట్టి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సీఐ నారాయణస్వామిని విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఏపీ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో, ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా సీఐ నారాయణస్వామిని విధుల నుంచి తప్పించారు. అంతేకాదు, సీఐపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ముఖేశ్ కుమార్ మీనా సిట్ విచారణకు ఆదేశించారు. నిర్దిష్ట ఆధారాలతో ఫిర్యాదు చేస్తే ఏ అధికారిపై అయినా విచారణ జరుపుతామని మీనా స్పష్టం చేశారు.

# పోలీసులకు ఇంట్లో కనిపించని ప్రజ్వల్ రేవణ్ణ తల్లి

### విచారించేందుకు ఇంటికి వెళ్లగా పోలీసులకు కనిపించని భవానీ

### తల్లి భవానీ పరారీలో ఉన్నట్లుగా అనుమానం

### రేవణ్ణ ఇంటి పనిమనిషి కిడ్నాప్ కేసులో భవానీకి కూడా సంబంధం ఉన్నట్లుగా ఆరోపణలు



అశ్లీల వీడియోలు, కిడ్నాప్ కేసుల్లో ప్రజ్వల్ రేవణ్ణతో పాటు తల్లి భవానీపై కూడా ఆరోపణలు వచ్చాయి. ప్రజ్వల్‌ను రెండు రోజుల క్రితం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు భవానీని కూడా
విచారించాలని నిర్ణయించారు. ఈ మేరకు నోటీసులు కూడా ఇచ్చారు. కేసు విచారణలో భాగంగా శనివారం పోలీసులు భవానీ ఇంటికి వెళ్లారు. కానీ ఆమె అందుబాటులో లేరు. దీంతో పరారీలో ఉన్నట్లుగా భావిస్తున్నారు. రేవణ్ణ ఇంటి పనిమనిషి కిడ్నాప్ కేసులో రేవణ్ణతో పాటు భవానీకి కూడా సంబంధం ఉన్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆమెను విచారించేందుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. శనివారం ఇంటికి వచ్చి ప్రశ్నిస్తామని అందులో పేర్కొన్నారు. కానీ హొళెనరసీపురలోని ఆమె నివాసానికి ఈరోజు సిట్ అధికారులు చేరుకున్న సందర్భంలో ఆమె అందుబాటులో లేరు. ఫోన్ చేసినప్పటికీ స్విచ్ఛాఫ్ వచ్చింది. ఈ కేసులో ఆమె ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా న్యాయస్థానం దానిని తిరస్కరించింది.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

### శ్రీవారి దర్శనానికి 30 గంటల సమయం

### వీకెండ్ కావడంతో స్వామివారి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

### భక్తుల రద్దీతో నిండిన కొండపై ఉన్న అన్ని కంపార్టుమెంట్లు

### ప్రస్తుతం శిలాతోరణం వరకు వేచియున్న భక్తులు

### నిన్న స్వామివారిని దర్శించుకున్న 67,873 మంది భక్తులు



తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వీకెండ్ సెలవు దినాలు కావడంతో శ్రీవెంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కొండపై ఉన్న అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. దీంతో ప్రస్తుతం భక్తులు శిలాతోరణం వరకు వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనం కోసం 24 గంటల నుంచి 30 గంటల వరకు సమయం పడుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. కాగా, శుక్రవారం స్వామివారిని 67,873 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 33,532 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. అలాగే భక్తులు సమర్పించిన కానుకల ద్వారా స్వామివారి హుండీకి రూ. 3.93 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

# అర్ధరాత్రివేళ అడవిలోకి వెళ్లి టెన్షన్ పెట్టేశాడు

### తలకోనలో జరిగిన 'అన్వేషణ' షూటింగు

### ఆ ముచ్చట్లను పంచుకున్న వంశీ

### 'లోకి' మందేస్తే మాట వినడని వ్యాఖ్య

### అడవిలో పులి తిరిగేదని వెల్లడి

దర్శకుడు వంశీ తన సినిమాలకి సంబంధించిన విశేషాలను అభిమానులతో పంచుతూ వీడియోలు చేస్తున్నారు. అలా ఆయన 'అన్వేషణ' సినిమా ముచ్చట్లు చెప్పారు. "తలకోన ఫారెస్టులో షూటింగు జరుగుతోంది. ఈ సినిమాలో టెలిఫోన్ సత్యనారాయణగారు ఒక చిన్న వేషం వేశారు. ఆయన అన్నయ్య మూర్తిగారు మాకు అక్కడ చాలా సాయంగా నిలబడ్డారు" అని చెప్పారు. ంఈ సినిమాకి కెమెరా మెన్ రఘు .. ఆయన సెకండ్ అసిస్టెంట్ లోకేశ్వరరావు. అతను హాస్యనటుడు రేలంగికి స్వయానా మేనల్లుడు. చాలా సరదాగా ఉంటూ సందడి చేస్తూ ఉంటాడు. రాత్రికి మందు వేశాడంటే మాత్రం తలకోనలో మృగం మాదిరిగా మారిపోతాడు. అలా ఆ రోజు మందేసి, మరో అసిస్టెంట్ శివతో గొడవేసుకున్నాడు. తనని ఎవరూ సపోర్టు చేయడం లేదనే కోపంతో బట్టలు సర్దేసుకుని ఆ చీకట్లో ఫారెస్టులోకి వెళ్లిపోయాడు.
ఈ విషయం నాకు తెలిసేసరికి అర్ధరాత్రి అయింది. మేము వచ్చిన దగ్గర నుంచి మూర్తిగారు "అడవిలో పులి తిరుగుతోంది .. చీకటిపడేలోగా వచ్చేయాలి" అని హెచ్చరిస్తూనే ఉన్నారు. అలాంటిది అంత చీకట్లో లోకేశ్వరరావు అడవిలోకి వెళ్లిపోయాడు. ఏమవుతుందో ఏమిటో అనే టెన్షన్ పెరిగిపోవడం మొదలైంది" అంటూ సస్పెన్స్ లో పెట్టారు.

# లోక్‌సభ తుది దశ పోలింగ్.. మధ్యాహ్నం 3 వరకు 49 శాతం పోలింగ్ నమోదు




లోక్‌సభ ఎన్నికలకు తుది దశ పోలింగ్ కొనసాగుతోంది. 57 స్థానాలకు జరుగుతున్న పోలింగ్ మరికాసేపట్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 49.68 శాతం మేర పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అత్యధికంగా ఝార?ండ్‌లో 60.14 శాతం పోలింగ్ నమోదైంది. ఆ తర్వాత పశ్చిమ బెంగాల్‌లో 58.46 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో 58.41 శాతం, చండీగఢ్‌లో 52.61 శాతం, ఒడిశాలో 49.77 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 46.83 శాతం, పంజాబ్‌లో 46.38 శాతం, బీహార్‌లో 42.95 శాతం మేర పోలింగ్ నమోదైంది. ఇక ఆఖరిదైన ఏడో దశలో భాగంగా పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలకు, హిమాచల్‌ప్రదేశ్‌లో నాలుగు స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లో 13, పశ్చిమ బెంగాల్‌లో 9, బీహార్‌లో 8, ఒడిశాలో 6, ఝార?ండ్‌లో 3 స్థానాలతో పాటు చండీగఢ్ స్థానానికి పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 42 స్థానాలకు, హిమాచల్ ప్రదేశ్‌లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు కూడా ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. లోక్‌సభతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి. అయితే, ఇవాళ తుది దశ పోలింగ్ పూర్తయిన అనంతరం సాయంత్రం 6:30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. ఎన్నికల ఫలితాల వెల్లడికి మరో మూడు రోజులు గడువు ఉన్న నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# అరుదైన అవకాశం ఇది, రేవంత్!

పది సంవత్సరాల కిందట ఇదే జూన్ ఒకటోతేదీ అర్ధరాత్రి. అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ అమరవీరుల స్థూపం పరిసరాలన్నీ, విజయంతో ఉప్పొంగిన హృదయాల అలయ్ బలయ్‌లతో, ప్రాణత్యాగాల స్ఫురణల తడి కళ్ల తళుకులతో కిక్కిరిసిపోయాయి. తెలంగాణలోని అన్ని పట్టణాల కూడళ్లలోనూ ఆ రాత్రి అంతే ఉధృతితో ఆనందాతిరేకంలో, అమరసాధకుల స్మరణలో పరవళ్లు తొక్కింది. చరిత్రను శాసించి తమ దారికి తెచ్చుకున్న స్వప్నసాధకుల సంబరం అది! వైఫల్యం అనాథ అట, విజయానికి వేయిమంది తండ్రులట! ప్రాణాలిచ్చినవారిని, అష్టకష్టాలు పడినవారిని విస్మరించి, తెలంగాణ సాధన కేవలం తమ ఘనకార్యమేనని ఎవరు చెప్పుకున్నా అది అన్యాయమే. దశాబ్దాల కాలం నుంచి నిప్పును నిలుపుకుంటూ వచ్చిన ఆచార్య జయశంకర్, ప్రజాకవి కాళోజీ, విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రొఫెసర్లు, జనసభలు మహాసభలు నిర్వహించి డిక్లరేషన్లు ప్రకటించిన ప్రజాసంఘాలు, కవులు, కళాకారులు, రచయితలు.. వీరు సారవంతం చేసిన నేల మీద కదా మలిదశ ఉద్యమం మొలకెత్తింది.! చివరి అయిదు సంవత్సరాల కాలంలో, కేసీఆర్ దీక్ష, తెలంగాణ తొలిప్రకటన తరువాత పరిణామాలలో తెలంగాణ సమాజంలోని అసంఖ్యాక శ్రేణులు ఉద్యమంలో పాలుపంచుకున్నాయి. రాజకీయ జేఏసీ సారథ్యంలో ప్రజలనుంచి ఏకగ్రీవ, ఏకోన్ముఖ రాజకీయ వ్యక్తీకరణ జరిగింది. 2001లో పార్టీ స్థాపించిన దగ్గర నుంచి, కల్వకుంట్ల చంద్రశేఖరరావు, తెలంగాణ రాష్ట్ర సమితి అందించిన స్థిర నాయకత్వానికి, తెలంగాణ వాదన అభివ్యక్తిలో చేసిన దోహదానికి ప్రథమ ప్రశంస అందించవలసిందే. రాష్ట్రసాధనే లక్ష్యంగా చెప్పుకునే ఒక పార్టీ రంగంలో లేనిపక్షంలో, ఉద్యమానికి ఒక ఇరుసు లేకుండా పోయేది. బహుముఖాలుగా, స్వచ్ఛందంగా విస్తరించిన ఉద్యమానికి కేసీఆర్, టీఆర్ఎస్ ఆధారబిందువులుగా ఉన్నారు. అదే సమయంలో, ఉద్యమానికి వేగాన్ని, తీవ్రతను జోడించడానికి ప్రయత్నించకుండా, రాజకీయ లాబీయింగ్ పేరుతో తాత్సారం చేయడం, ఉద్యమసమాజం నుంచి ఉత్సాహం, చొరవ వ్యక్తమైన సందర్భాలలో వెనుకకు లాగడం చరిత్రలో నమోదైన విషయాలే. సంస్థాగత నిర్మాణం చేయకపోవడం, సైద్ధాంతిక నిబద్ధతకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల పార్టీ క్షేత్రస్థాయిదాకా పెరగలేదు. ఎన్నికల విజయాలూ నిలబడలేదు. రాష్ట్ర విభజన తీర్మానం పార్లమెంటులో ఆమోదం పొందే నాటికి టీఆర్ఎస్ నుంచి ఇద్దరు మాత్రమే లోక్‌సభ సభ్యులు ఉన్నారు.

తెలంగాణ వచ్చింది. ప్రజలు టీఆర్ఎస్‌నే ఎంచుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణలో చొరవ చూపినందుకు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లోనూ నష్టపోయింది. తెలంగాణలోనూ లాభపడలేదు. కాంగ్రెస్ అధిష్ఠానం వైఖరి ఎట్లా ఉన్నా, ఉద్యమంలో తెలంగాణ కాంగ్రెస్ మమేకం కాలేదనే చెప్పాలి. ఎంపీలు మాత్రం తమ గొంతును బలంగా వినిపించారు. ఒకరిద్దరు తప్ప, రాష్ట్రమంత్రులు చివరిదాకా పదవుల్లో ఏదో సాకుతో కొనసాగుతూ వచ్చారు. ఉద్యమంతో తెలంగాణ కాంగ్రెస్‌కు బలమైన సంబంధం లేకపోవడం ఇప్పటికీ ఆ పార్టీ ధోరణుల్లో ప్రతిఫలిస్తూ ఉంటుంది.

పదేళ్ల టీఆర్ఎస్ పాలన ప్రజలకు నిరాశనే మిగిల్చింది. కూటమి ఏర్పాటులో కాంగ్రెస్ తప్పిదం చేయకపోతే, 2018లో కూడా టీఆర్ఎస్‌కు అంతటి ఘనవిజయం దక్కకపోయేది. ఓటర్లు మరో దఫా అవకాశమిచ్చారు. కానీ, అందుకు పశ్చాత్తాపపడే పరిస్థితులు ఏర్పడి, 2023లో బీఆర్ఎస్‌ను ప్రతిపక్షానికి పంపారు. ఈ నిర్ణయం తీసుకోవడం తెలంగాణ ప్రజలకు బాధాకరమైనదే. ఉద్యమంతో పాటు నడచిన పార్టీని, నాయకుడిని నిరాకరించడమంటే అది పెద్ద నిర్ణయం. కానీ, ఉద్యమ ఆకాంక్షలకు పరిపాలనకూ పొంతన లేకపోవడం, జన నాయకుడిగా ఉండవలసిన నేత, అందని అందలం మీద కూర్చోవడం ప్రజలను బాధించింది. సమాజంలోనేకాదు, పార్టీలోకూడా ప్రజాస్వామ్యం లేకపోవడం ప్రస్ఫుటంగా కనిపించింది. తెల్లారుతుందనుకున్న తెలంగాణ బతుకు నడిరాతిరిలోనే నిలిచిపోయింది. అసంతృప్తి, అసమ్మతి వ్యతిరేకతగా పరిణమించాయి. తరువాతి కథ తెలిసిందే. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన కొత్తలో కలిసినప్పుడు ప్రొఫెసర్ హరగోపాల్ ఆయనకు ఒక మాట చెప్పారట. “కేసీఆర్ గారూ, మీకు చరిత్ర గొప్ప అవకాశం ఇచ్చింది. చాలా అపురూపమైన అవకాశం. సత్పరిపాలన అందించి, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి” అని. కేసీఆర్ ఆ సలహాకు తగ్గట్టు నిలబడలేకపోయారని హరగోపాల్ బాధపడుతూ ఉంటారు. కేసీఆర్ వైఫల్యం ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కాగలగడానికి ఒక ముఖ్యమైన కారణం. కానీ, అదే ఏకైక కారణం కాదు. తెలంగాణ సమాజంలో బీఆర్ఎస్‌పై పెరుగుతున్న విముఖతను, ప్రత్యామ్నాయానికి ఉన్న అవకాశాన్ని గుర్తించి, అందుకు అనుగుణంగా రేవంత్ రెడ్డి తనను తాను సన్నద్ధం చేసుకోగలిగారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఇతర నేతలు కానీ, భారతీయ జనతాపార్టీ కానీ ప్రతిపక్షపాత్రను సమర్థంగా నిర్వహించలేదని కాదు. తనకు ఎదురెవ్వరూ లేని వాతావరణాన్ని కేసీఆర్ సృష్టించుకుని, అదే తనకు భద్రత అనుకున్నారు. కానీ, అదే ఒక భర్తీ చేయవలసిన శూన్యాన్ని కూడా సృష్టించింది. కేసీఆర్ పాలనమీద ఆయనకు దీటైన రీతిలో దూకుడుగా, ఒక్కొక్కసారి మొరటుగా కూడా మాట్లాడడమే ఫలితం ఇస్తుందని భావించి రేవంత్ అందుకు తగ్గట్టు తన ప్రయాణం సాగించారు. టీడీపీని వీడి, కాంగ్రెస్‌లోకి వచ్చిన కొంతకాలానికే పీసీసీ అధ్యక్ష స్థానం లభించిందంటే అందుకు అధిష్ఠానం ఆశీస్సులు కారణం. తెలంగాణలో బలమైన సామాజిక వర్గానికి చెందడం, వయోధికుడు కాకపోవడం ఆయనకు అదనపు యోగ్యతలయ్యాయి. బీఆర్ఎస్ విమర్శిస్తున్నట్టు, తెలంగాణ ఉద్యమంతో పరిమితమైన అనుబంధమే ఉన్నప్పటికీ, దాన్ని ఎట్లా అధిగమించాలో ఆయనకు కొన్ని సొంత ఆలోచనలు ఉన్నాయి. గద్దర్‌తో నాడు మెలగిన, కోదండరామ్‌తో నేడు మెలగుతున్న తీరు తన నాయకత్వంలోని పాలనకు ఉద్యమస్ఫూర్తి జోడించగలవని రేవంత్ నమ్ముతున్నారు. కేసీఆర్ పాలనలో లోపించిన ముఖ్యమైన దినుసు ఏదో గ్రహించబట్టే, ఆయన పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీలకు తోడు ఏడోదిగా ప్రజాస్వామ్యాన్ని హామీ ఇచ్చారు. అది ఎంతవరకు నెరవేరుతుందన్నది తెలంగాణ పౌరసమాజం గమనిస్తూ ఉన్నది. అలాగే, తాజాగా, రాష్ట్రగీతం, రాష్ట్ర చిహ్నాల విషయంలో ఏర్పడిన వివాదం ఉద్యమ విలువలకు సంబంధించిన చర్చను రేవంత్ పాలనలో మొదటిసారిగా ముందుకు తెచ్చింది.

కేసీఆర్‌కు లాగానే, రేవంత్ రెడ్డికి కూడా తెలంగాణ ముఖ్యమంత్రిత్వం ఒక అరుదైన, చారిత్రక అవకాశం. ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చవలసిన కర్తవ్యంతో కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. ఉద్యమ ఆకాంక్షలను పరిపూర్తి చేయడంతో పాటు, కేసీఆర్ దోషాలను సవరించవలసిన కర్తవ్యంతో రేవంత్ ముఖ్యమంత్రి అయ్యారు. కేసీఆర్‌కు లేని అదనపు భారాలు రేవంత్ రెడ్డికి ఉన్నాయి. ఎన్నికల హామీలను పూర్తి చేయడంలో ఉండే ఆర్థిక బాధలు సరే.. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ స్థిరత మీద ప్రభావం చూపే అవకాశం ఉంది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే, రేవంత్ మీద కేంద్రం నుంచి, కేంద్ర ఏజెన్సీల నుంచి రకరకాల ఒత్తిళ్లు మొదలవుతాయి. గోడదాటుకు సిద్ధంగా ఉన్న బీఆర్ఎస్ శాసనసభ్యులు, తమ గమ్యాన్ని కాంగ్రెస్ వైపు కాక, బీజేపీ వైపు మార్చుకుంటారు. ఒకవేళ మోదీయేతర ప్రభుత్వం వస్తే కొంత ఊరట ఉంటుంది. ఇవన్నీ కాక, కాంగ్రెస్‌లో సహజమైన ఇంటిపోరు ఉండనే ఉంటుంది. ఇవన్నీ ఉన్నప్పటికీ, తెలంగాణ సమాజానికి నెరవేర్చవలసిన బాధ్యతల విషయంలో ఏ మాత్రం అలసత్వం సాధ్యపడదు. కేసీఆర్‌కు లాగానే, రేవంత్ రెడ్డికి కూడా తెలంగాణ ముఖ్యమంత్రిత్వం ఒక అరుదైన, చారిత్రక అవకాశం. ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చవలసిన కర్తవ్యంతో కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. ఉద్యమ ఆకాంక్షలను పరిపూర్తి చేయడంతో పాటు, కేసీఆర్ దోషాలను సవరించవలసిన కర్తవ్యంతో రేవంత్ ముఖ్యమంత్రి అయ్యారు.

## నేరేడు పండు ప్రయోజనాల్లో మెండు..

# తెలిస్తే వదిలిపెట్టరు!

### మధుమేహులకు మేలు చేసే పండు ఇది

### ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ లభ్యం

### జీర్ణప్రక్రియ, గుండె పనితీరును పెంచుతుంది

వర్షాకాలంలో విరివిగా, చౌకగా లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. దీన్నే జామూన్ అని కూడా అంటారు. నల్లగా, నిగనిగలాడుతూ కనిపించే ఇవి రుచిలో అద్భుతంగా ఉంటాయి. రుచిలోనే కాదు పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. ఏటా కనీసం ఓ రెండు నేరేడు పండ్లు అయినా తినాలని, దీనివల్ల కాలేయ శుద్ధి జరుగుతుందని పెద్దలు కూడా చెబుతుంటారు. అసలు నేరేడు పండ్లలో ప్రయోజనాలు గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండలేరు. ఈ పండ్లలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కనుక మధుమేహులతోపాటు అందరూ హ్యాపీగా తినేయవచ్చు. ఇవి మధురంగానే ఉన్నప్పటికీ రక్తంలోకి చక్కెరలు వెంటనే విడుదల కావు. నిదానంగా విడుదల అవ్వడం వల్ల బ్లడ్ షుగర్ పెరగదు.

జామూన్ లో ఉండే జాంబోలిన్, ఎల్లాజిక్ యాసిడ్ ఇన్సులిన్ సెన్సిటివీని పెంచి బ్లడ్ షుగర్ ను నియంత్రిస్తాయి. టైప్ 1తోపాటు, టైప్2 డయాబెటిస్ కంట్రోల్ చేయడానికి ఇది మంచి పండు. జామూన్ లో యాంటీ ఆక్సిడెంట్లు అయిన యాంథోసియానిన్స్ ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో ఇది సాయపడుతుంది. ఆక్సిడేటెవ్ స్ట్రెస్, ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

జామూన్ పాంక్రియాస్ ను స్టిమ్యులేట్ చేసి మరింత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేస్తుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. బ్లడ్ షుగర్ నియంత్రణకు ఇన్సులిన్ కీలకంగా పనిచేస్తుంది.



జామూన్ లోని బయో యాక్టివ్ కాంపౌండ్లు.. మధుమేహం కారణంగా తలెత్తే డయాబెటిక్ నెఫ్రోపతీ, డయాబెటిక్ రెటీనోపతి, న్యూరోపతి సమస్యల నియంత్రణకు సాయపడతాయి.

నేరేడు పండ్లలో జీర్ణప్రక్రియ సామర్థ్యాలను పెంచే గుణాలు ఉన్నాయి. కనుక జీర్ణ సంబంధ సమస్యలు ఉన్న వారు దీన్ని తినాలి.

వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలోనూ జామూన్ సాయపడుతుంది. ఎందుకుంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సీ కూడా లభిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

జామూన్ లో కేలరీలు చాలా తక్కువ. కనుక బరువు పెరగరు. పైగా బరువు తగ్గించుకోవాలని అనుకునేవారికి ఇదొక ఆప్షన్.

యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ ఉండడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గించి, గుండెకు మేలు చేస్తుంది.

# గుండెపోటుకు ముఖ్య కారణం ఇదేనట..! తాజా అధ్యయనంలో వెల్లడి

### ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం రీసెర్చ్

### 930 మంది హృద్రోగ బాధితులను పరిశీలించి రిపోర్ట్

### అందులో 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు వెల్లడి

గుండెపోటు మరణాలతో పాటు హృద్రోగ సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులలో చేరే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలిపోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం చేసిన పరిశోధనలో గుండెపోటుకు ప్రధాన కారణం ఒత్తిడేనని తేలింది. తాజాగా జరిగిన ఈ పరిశోధనా ఫలితాలను ఇండియన్ హార్ట్ జర్నల్ ప్రచురించింది. హృద్రోగ సమస్యలతో ఆసుపత్రిలో చేరిన రోగులపై జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం అధ్యయనం చేసింది. తీవ్రమైన, స్వల్ప గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన 903 మంది రోగుల ఆరోగ్య పరిస్థితిని నెల రోజుల పాటు శాస్త్రీయ పద్ధతిలో వైద్యులు పరిశీలించారు. రోగులలో మొత్తం 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు తేలిందని చెప్పారు. వారిలో కొంతమంది అధిక ఒత్తిడితో మరికొందరు స్వల్ప స్థాయి ఒత్తిడితో బాధపడుతున్నారని తేల్చారు. మరీ ముఖ్యంగా ఒత్తిడితో బాధపడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉందని వివరించారు.

మారుతున్న జీవనశైలి వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా చాలామంది ఒత్తిడితో బాధపడుతున్నారని, ఈ ఒత్తిడి గుండెపోటుకు దారితీస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ మోహిత్ గుప్తా వెల్లడించారు. గుండె పనితీరుపై ఒత్తిడి తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆయన వివరించారు. ఆసుపత్రిలో చేరిన రోగులలో ఎక్కువ మంది అక్యూట్ మయోకార్డియల్ ఇన్ఫారెక్షన్ (తీవ్రమైన గుండెపోటు)కు గురైనట్లు చెప్పారు.



ఇందులో 53 శాతం సివియర్ హార్ట్ ఎటాక్‌కు గురికాగా, 38 శాతం ఓ మోస్తరు గుండెపోటుకు గురైనట్లు పేర్కొంది. ఒత్తిడికి తద్వారా హృద్రోగ సమస్యలు పెరగడానికి ధూమపానం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, బీపీ, ఇన్సులిన్ తగ్గడం తదితర కారణమని ప్రొఫెసర్ డాక్టర్ మోహిత్ గుప్తా వివరించారు.

# ఈ సంకేతాలు ఉంటే.. మీరు ఆరోగ్యంగా ఉన్నట్టే

### ఉదయం నిద్ర లేవగానే ఉల్లాసంగా అనిపించాలి

### భారంగా, బద్ధకంగా, అలసటగా ఉండకూడదు

### కురులు, కంటి సమస్యలు కనిపించకూడదు

### నెలవారీ రుతుక్రమం సరైన సమయానికి రావాలి

నిజంగా మనం ఆరోగ్యంగా ఉన్నామా? లేదా? ఎవరికి వారే దీన్ని తెలుసుకోవచ్చు. మనం ఎంత ఆరోగ్యవంతులమో మన శరీరమే చెబుతుంటుంది. ఆ సంకేతాలను పట్టుకుంటే చాలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సంకేతాల ఆధారంగా అవసరమైతే జీవనశైలి, ఆహారంలో మార్పులు చేసుకోవచ్చు.

చక్కని ఆరోగ్యానికి మంచి నిద్ర ఎంతో అవసరం. మంచి నిద్ర అంటే.. ఉదయం లేచిన తర్వాత నీరసంగా, అలసటగా, బద్ధకంగా, అశక్తంగా అనిపించకూడదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఉల్లాసంగా, ఎంతో హాయిగా ఉండాలి. అలా అనిపిస్తే నిద్ర సైకిల్ మెరుగ్గా ఉన్నట్టు అర్థం. తగినంత సమయం నిద్ర పోతున్నారని అర్థం. ఉదయం లేచిన తర్వాత ఉల్లాసంగా లేకపోతే, తగినంత సమయం నిద్ర పోతున్నదీ, లేనిదీ గమనించుకోవాలి. తగినంత సమయం నిద్రించినా కానీ, అసలటగా, మగతగా అనిపిస్తుంటే శారీరక శ్రమ, పోషకాహారం లోపించినట్టు అర్థం చేసుకోవచ్చు.

శిరోజాల సమస్యలు నేటి తరంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. అవి జన్యు సంబంధితం అని అనుకుంటుంటారు. కాలుష్యం అని భావిస్తుంటారు. పోషకాహారం లోపించినా, ఒత్తిడి



ఎక్కువైనా శిరోజాలు రాలిపోతాయని గుర్తు పెట్టుకోవాలి. మీ శిరోజాలు ఆరోగ్యంగా ఉండి, జుట్టు రాలే సమస్య లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టే. శరీరం నుంచి వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు పోతాయి. మూత్రం రంగు స్పష్టంగా ఉంటే శరీరంలో నీటి పరిమాణం తగినంత ఉన్నట్టుగా అర్థం చేసుకోవాలి. డీటాక్సిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతుందని అర్థం. మూత్రం లేత పసుపు లేదా పారదర్శక రంగు కాకుండా మరీ ముదురు పసుపు, ఇతర రంగుల్లో వస్తుంటే అనారోగ్య సమస్యలకు సూచికగా భావించొచ్చు.

రోజువారీ మల విసర్జన సాఫీగా సాగిపోవాలి. ఈ కార్యక్రమం కోసం కష్టపడకూడదు. దానంతట అదే సంకేతం వచ్చి, విసర్జనకు వెళ్లేట్టు ఉండాలి. ఏరోజుకారోజు పెద్ద పేగు నుంచి మలం మలాశయంలోకి వచ్చి విసర్జితం అవుతుంటే.. జీర్ణ వ్యవస్థ క్రియలు సాఫీగా సాగిపోతాయి. లేదంటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ తదితర సమస్యలు వేధిస్తాయి.

రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకుంటూ.. వ్యాయామం కూడా చేసుకుంటూ ఉంటే, ఆ సమయంలో నొప్పులు, ఇతర ఇబ్బందులు లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టు భావించొచ్చు. నోటి ఆరోగ్యం కూడా మొత్తం ఆరోగ్యంలో భాగం. నోటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండకూడదు. రోజులో రెండు సార్లు బ్రష్ చేసి, గార్గిలింగ్ చేసే వారికి ఈ సమస్యలు రావు. మహిళల్లో రుతుసరి (రుతు చక్రం) నెలవారీ క్రమం తప్పకుండా ఒకే సమయానికి వస్తుంటే వారు ఆరోగ్యంగా ఉన్నట్టుగానే భావించొచ్చు. రోజువారీ ప్రాణాయామం లేదా యోగా లేదా వాకింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేసే క్రమం తప్పని అలవాటు ఉన్నవారు కూడా ఆరోగ్యవంతులుగానే భావించొచ్చు. కళ్లు పొడిబారిపోవడం, కళ్లు ఎర్రబడడం, లేదా కంటి దురదలు వంటి సమస్యలు లేకపోతే కంటి ఆరోగ్యం సరిగ్గానే ఉన్నట్టు భావించాలి.

ఒక వయసు అంటే 40 ఏళ్లు దాటిన వారిలో మోకాలు, ఇతర కీళ్ల సమస్యలు కనిపించొచ్చు. కానీ, సమతులాహారం తీసుకుంటే, శారీరక, కండరాలు బలోపేతం అయ్యే వ్యాయామాలు చేస్తే ఇవి ఉండవు.

# కొత్త నేషనల్ క్రష్ - రష్మికనే డామినేట్ చేస్తోంది.



మీరు ఈ రుక్సార్ ఊదా రంగు వస్త్రధారణ నుండి మీ దృష్టిని మరల్చలేరు

బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తోంది యానిమల్ మూవీ. సినిమాలో హీరో రణ్ బీర్ కపూర్ ఫెర్ఫార్మన్స్ కు మంచి మార్కులే పడ్డాయి. అయితే సినిమాలో ఆయన యాక్టింగ్ తర్వాత అందరూ హీరోయిన్స కోసమే మాట్లాడుకుంటున్నారు. అందులో రష్మిక కన్నా త్రిప్తి డిమ్రీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. నెటిజన్లు ఆమె కోసమే తెగ మాట్లాడేసుకుంటున్నారు. మొన్నమొన్నటి దాకా ఆరు లక్షల ఉన్న త్రిప్తి ఫాలోవర్లు ఒక్కసారిగా మిలియన్ దాటేశారు. ఆమె హాట్ ఫొటోల కోసం సెర్చింగ్ చేసేస్తున్నారు. దీంతో ఈ హాట్ బ్యూటీ కూడా కొత్త ఫొటోలను పోస్ట్ చేసి వేడి పుట్టిస్తోంది. అయితే ఈ సినిమా ఆడిషన్లు జరిగిన టైంలో మొదటి ఛాయస్ త్రిప్తి కాదట. ముందు సారా అలీ ఖాన్ మీద టెస్ట్ షూట్ చేశారట. కానీ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాకు సారాలో అప్పీల్ కనిపించలేదట.

దీంతో ఆమెను వద్దనుకున్నాక వెబ్ సిరీస్ ల ద్వారా పాపులర్ అయిన త్రిప్తి డిమ్రి ఎంట్రీ ఇచ్చింది. సందీప్ ప్లాన్ సక్సెస్ అయింది. రణ్ బీర్ కపూర్ తో రొమాంటిక్ సీన్లలో త్రిప్తి రెచ్చిపోవడంతో ఓవర్ నైట్ స్టార్ అయింది. అయితే ఇన్నాళ్లు రష్మికను నేషనల్ క్రిష్ అన్న నెటిజన్లు.. ఇప్పుడు ఈమెనే నేషనల్ క్రష్ అంటూ పోస్టులు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమాలో రష్మిక కన్నా ముందు సందీప్ బాలీవుడ్ హీరోయిన్ పరిణీతి చోప్రాను ఆప్షన్ గా పెట్టుకున్నారట. ఆ తర్వాత ఆలోచించి డ్రాప్ అయ్యారట. ఇంతలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్పలో శ్రీవల్లిగా రష్మిక నటన చూసి ఫిక్స్



అయ్యారట. ఆమె కూడా వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఒకవేళ ముందు అనుకున్నట్టు సారా, పరిణీతిలు కనక ఈ పాత్రలు పోషించి ఉంటే కచ్చితంగా ఇంత ఇంపాక్ట్ ఉండేది కాదన్నది నిజమే. దీన్ని బట్టే సందీప్ వంగా హీరోయిన్ సెలక్షన్ చాలా స్పెషలని చెప్పొచ్చు. సినీ విశ్లేషకులు కూడా సందీప్ ఎంపికను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు. సినిమాలో స్టార్ నటుడు బాబీ డియోల్ భార్యలుగా నటించిన షబానా హరూన్, షఫీనా షా, మాన్సి తక్సక్ లు కూడా హాట్ టాపిక్ గా మారిపోయారు. వీళ్ల కెరీర్ గురించి నెటిజన్లు వెతికేస్తున్నారు. రణ్ బీర్ అక్కాచెల్లెళ్లుగా నటించిన ఇద్దరు మాత్రం అంత రైట్ ఛాయస్ కాదని నెటిజన్లు అంటున్నారు. ఒక్కటే చిన్న మైనస్ గా చెప్పుకోవచ్చు. మొత్తానికి ఫిమేల్ యాక్టర్ సెలక్షన్ లో సందీప్ తన ముందు సినిమాల్లో తన ముద్ర చూపించుకున్నారు. మరి త్వరలో ప్రభాస్ తో తీయనున్న స్పిరిట్ లో చూడాలి ఏం చేస్తారో.

## కృతి ఖర్బండా యొక్క అద్భుతమైన లుక్స్



# పిక్ టాక్ : ఎల్లో ఎల్లో బ్యూటీ ఫెల్లో



ఎప్పుడో రెండు దశాబ్దాల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన శ్రియ శ్రియా సరన్ ఇంకా కూడా తన అందంతో, అభినయంతో ప్రేక్షకులను మెప్పిస్తూ ఉంది. ఒక వైపు పెళ్లి, పిల్లలతో సంసార జీవితాన్ని చాలా ఆనందంగా సాగిస్తున్న శ్రియ సరన్ మరో వైపు తన అభిమానులను నెటిజన్స్ ను, తన ఫాలోవర్స్ ని ఎంటర్ టైన్ చేసేందుకు అందమైన ఫోటోలను షేర్ చేస్తోంది.

ఇప్పటికీ తెలుగు, హిందీ భాషలతో పాటు ఇతర భాషల సినిమాల్లో కూడా నటిస్తూ బిజీగా ఉంది. ఒకప్పటి మాదిరిగా స్టార్ హీరోలకు జోడీగా నటించే ఛాన్స్ దక్కకున్నా కూడా శ్రియ అందంకు తగ్గట్లుగా మంచి పాత్రలు మరియు మంచి సినిమాలు వస్తూనే ఉన్నాయి. అందకు కారణం సోషల్ మీడియాలో శ్రియ షేర్ చేసే ఫోటోలు అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి శ్రియ తన అందంతో ఫ్యాన్స్ ను ఎంటర్ టైన్ చేసింది. ఎల్లో డ్రెస్ లో క్లీ వేజ్ షో చేస్తూ క్లోజప్ లో మరింత అందంగా శ్రియ కనిపిస్తోంది అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు శ్రియ కి హీరోల పక్కన హీరోయిన్ గా నటించే అవకాశాలు రావాలని ఈ ఫోటోలు చూస్తే అనిపిస్తుందని ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎల్లో ఎల్లో డర్టీ ఫెల్లో అని కాకుండా శ్రియ సరన్ ను ఇలా ఎల్లో డ్రెస్ లో చూస్తూ ఉంటే ఎల్లో ఎల్లో బ్యూటీ ఫెల్లో అనాలి అనిపిస్తోందని కూడా కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి శ్రియ వయసు పెరుగుతున్నా కూడా మరింత అందంగా కనిపిస్తుందని ఈ ఫోటోలు మళ్లీ నిరూపించాయి.